డీలర్లు కావలెను
N B K కాంప్లెక్సు ఎరువులు
26·26 0-20·20. 10 మరియు
ఇతర గ్రేడులు డీలరుషిప్పులకు వెంటనే
అప్లికేషనులు కోరబడుచున్నవి వివరము లకు
ఉత్పత్తిదారులు
దియానాం ఫెర్టిలైజర్స్ & కెమికల్స్
యానాం—533464 (వయా కాకినాడ)

ఉదయం ... 364828

ఆంధ్రపత్రిక

విజయవాడ
ఆదివారం
9—3—1975
THE ANDHRAPATRIKA
Regd. H / VJ. No. 49

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 61
సంచిక 332
పుటలు 6
వెల : 25 పైసలు

ఆల్పిన్స్ రిఫ్రిజిరేటర్స్
మీ కారు మీ ఇంటిని ఆకర్షణీయం చేసుకోండి.
మన్నిక ఎక్కువ, శక్తి తక్కువ,
వివిధ పెట్టెలలో లభించును.
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
(H. O.) లబ్బీపేట, విజయవాడ—10.
బ్రాంచీలు: వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & గుంటూరు

రు. 100 కోట్ల ఖర్చుతో శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు: కువాయిట్ సహకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8 రు 100 కోట్ల ఖర్చు పెట్టి నాలుగు సంవత్సరాలలో శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును కువాయిట్ సహకారంతో పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి ఉదయం శాసన సభలో తెలియ జేశారు

శ్రీ ఎన్ శ్రీనివాసులెడ్డి (కాం డి ఎన్) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ శ్రీశైలం ప్రాజెక్టు ప్రణాళికేతర నిధులనుండి నూరు కోట్ల రూపాయలు అవసరమని కేంద్ర ప్రభుత్వం కూడా భావిస్తున్నదని అందుకు కువాయిట్ బృందం వారం పది రోజులో శ్రీశైలం రానున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు యీ సంవత్సరం రు 12 కోట్లు కేటాయించామని, వచ్చే సంవత్సరం కూడా రు 12 కోట్లు కేటాయించవలసి ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు ఏటా రు 25 కోట్లు ఖర్చు చేసి నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు

అంతకు ముందు శ్రీ శ్రీనివాసులెడ్డి అడిగిన ప్రధాన ప్రశ్నకు విద్యుత్ శాఖమంత్రి తిరుపతి మధ్య తిరగే రీటిపారుదల మంత్రి శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు సమాధానం చెబుతూ ఎలమంచిలి థర్మల్ స్టేషన్ పని నిమిత్తం చేసి లయిదవ ప్రణాళికలో శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ఎట్టి ఆదేశాలు యివ్వలేదని అన్నారు

విజయవాడ థర్మల్ కేంద్రానికి మొత్తం రు 70 కోట్లు ఖర్చు కాగలదని యిందుకు 1974—75 లో రు 680 లక్షలు వ్యయపరుచబడిందని 75—76 లో 1.5 కోట్ల రూపాయలు కేటాయించబడినాయని మంత్రి అన్నారు

కేంద్ర నిర్మాణంలో జాప్యం జరుగదని



"మన సంగతేదో చూసుకోక జె. పి. గారి ఉద్యమం గురించి మీ వాగుడెందుకండీ!"

సిక్కిం ముఖ్యమంత్రితో చర్చలకు చోగ్యాల్ సంసిద్ధత

గాంగ్‌టక్, మార్చి 8 లవ మధ్య గల వివాదాల పరిష్కారానికి ముఖ్యమంత్రి కాజి లెండుప్‌దోర్జితోను, ఆయన మంత్రివర్గ సహచరులతోను చర్చలు జరుపడానికి తాను సిద్ధంగా వున్నట్లు సిక్కిం చోగ్యాల్ చెప్పారు

ఇదిలా వుండగా ఆయన మంత్రితో శాఖలమంచి ముందుగా అనుమతి పొందకుండా చోగ్యాల్‌ను అధికారులెవ్వరు చూడవద్దని సిక్కిం ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

కొందరు అధికారులు చోగ్యాల్‌ను చూడడానికి వెళ్ళి నప్పుడు, కొన్ని ప్రకటనపై సంతకం చేయవలసిందిగా వీరు బెదిరించి చేయించుకున్నందువల్ల ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుపబడింది

నాంఫెన్ వద్ద తీవ్ర పోరాటం

నాంఫెన్, మార్చి 8 నేడు రాజధానికి వాయువ్యంగా 10 కి మీటర్ల దూరంలో గల 7వ డివిజన్ ప్రభుత్వ సేనల స్థావరంపై తిరుగుబాటు దళాలు తీవ్రంగా దాడి జరిపాయని, పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది

ప్రభుత్వం లన పు దళాలపై అక్కడకు పంపింది ఇంతవరకు 143 మంది తిరుగుబాటుదారులు పోరాటంలో మరణించినట్లు ప్రభుత్వవర్గాలవారు చెప్పారు.

జె. పి. నాయకత్వంలో నవభారతదేశం : మొరార్జీ ఆశాభావం

అహ్మదాబాద్, మార్చి 8 : నిరాశ చెందిన ప్రజానీకం ఇప్పుడు శ్రీ జయప్రకాష్ నారాయణ నాయకత్వాన పోరాడుతున్నారని, శ్రీ మోహన్ ధారియా వంటి నిజాయితీ, చిత్తశుద్ధి గల కొద్దిమంది కాంగ్రెసువాదులు కాంగ్రెసు నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేయడం ప్రారంభిస్తున్నారనీ, అందువల్ల ప్రస్తుత అనిశ్చిత స్థితి నుంచి నవభారత దేశం ఆవిర్భవించగలదనే తమ విశ్వాసమని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పారు.

దేశంలోని నేటి గడ్డు పరిస్థితిని గురించి శ్రీ దేశాయ్ నిన్న ఖ్యాడ ఒక సభలో మాట్లాడుతూ, దేశంలో అనాదిగా ఉన్న ప్రజాస్వామ్య వునాదులకు ప్రస్తుత అనిశ్చిత స్థితి ప్రమాదకరంగా పరిణమించిందన్నారు.

ప్రజాయాత్ర పూర్తిగా విఫలం: బారువా ప్రకటన

మద్రాసు, మార్చి 8 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా ఢిల్లీనుంచి కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి కోజికోడు వెళుతూ ఈ రోజు ఉదయం ఇక్కడికి వచ్చారు.

పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు శ్రీ బారువా జవాబిస్తూ, ఢిల్లీలో పార్లమెంటుకు ప్రజా యాత్ర పూర్తిగా విఫలమైందని, రాజధానిలోని సుమారు ఒక్క లక్షమంది మాత్రం యీ యాత్రలో పాల్గొన్నారనీ అన్నారు.

కేంద్ర మంత్రివర్గం నుంచి శ్రీ మోహన్‌ధారియా నిష్క్రమణ సమర్థనీయమేనన్నారు.

కేంద్ర మంత్రులు శ్రీ కె. వి. రఘునాథ రెడ్డి, శ్రీ ఎ. సి. జార్జి, శ్రీమతి తారకేశ్వరి సిన్హా కూడా యిదే విమానంలో వచ్చారు. కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు, తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. రామస్వామి ఇక్కడ శ్రీ బారువాను కలిసికొన్నారు.

1975 లో ఆహార పరిస్థితి మెరుగు: ముఖ్యమంత్రుల సమావేశంలో జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 8 : ఆహారరంగానికి సంబంధించి ఉత్పత్తి పూర్తిగా మారిపోయిందనీ, పరిస్థితి మెరుగయిందనీ, ఆహారం విషయంలో 1975వ సంవత్సరం, తప్పకి ఆశాజనకంగా ఉండేటట్లు కనిపిస్తున్నదనీ కేంద్ర ఆహార, నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

రాబీ పంటలకు ధరలను గురించి సేకరణ విధానాన్ని గురించి చర్చించడానికి జరుగుతున్న ముఖ్యమంత్రుల, రాష్ట్ర ఆహార మంత్రుల సమావేశంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ మాట్లాడుతూ పలు వ్యవసాయోత్పత్తుల ధరలు ఖచ్చితంగా తగ్గాయనీ, ఇతర వస్తువులకు సంబంధించి కూడా చెప్పుకోదగినంతగా ధరలు తగ్గుముఖం పట్టాయనీ, అన్నారు.

ఆహార పరిస్థితి మెరుగుకావడానికి, ధరలు తగ్గుముఖం పట్టడానికి కారణం గత సంవత్సరం ద్రవ్యోల్బణ నిరోధానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఇటీవల కొన్ని వారాలుగా ప్రకృతి చూపిన సుముఖత అన్నారు.

దుర్భిక్షానికి గురయిన తమిళనాడులో గత మూడు రోజులుగా కురిసిన వర్షాల వల్ల రాష్ట్రంలో రాబోయే పరిస్థితి కూడా మెరుగు అయిందన్నారు.

ఇంతవరకు ఎన్నడు ఉత్పత్తి కానంత చక్కెర ఈ ఏడాది ఉత్పత్తి కాగలదని, శ్రీ జగజీవన్‌రామ్ తెలియజేశారు. ఇందువల్ల భారతదేశ విదేశ ద్రవ్యార్జన పెరగగలదన్నారు. బంగాళాదుంప పంట కూడా చాలా బాగుందన్నారు.

వ్యవసాయం చేసే పద్ధతిలో వచ్చిన మార్పు పట్ల కూడా ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పంట రాలంలో పశ్చిమ బెంగాలులో అనేక చోట్ల గోధుమపంట చాలా బాగున్నదనీ, లూధియానాలోని గోధుమ పంటకు ఎంతమాత్రం తీసిపోదనీ, ఈ పరిస్థితిని తాము స్వయంగా చూశామనీ అన్నారు.

నేటి సమావేశానికి కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా రాగానే, తక్కిన సభికులు హర్షధ్వనాలు చేశారు.

శ్రీ అబ్దుల్లాను శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఆహ్వానిస్తూ, షేక్‌ను ఆహ్వానించడం తమకు గర్వకారణమనీ, ఈయనవల్ల కేంద్రం రాష్ట్రాల సంబంధాలలో కొత్త ఉత్తేజం, అవగాహన తమకు రాగలదనీ అన్నారు.

జగ్‌జీవన్‌రామ్ ప్రసంగానికి తక్కిన ముఖ్యమంత్రులు హర్షధ్వనాలు చేశారు.

చెరకు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా చెరకు పంట పండే రాష్ట్రాల ముఖ్యమంత్రులకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి చేశారు.

కాయధాన్యాలు, బస్తమతి బియ్యం వంటి వస్తువుల ఉత్పత్తిని వీలైనంత అధికం చేసికోవలసి ఉన్నదంటూ, వీటివల్ల విదేశీ మారకద్రవ్యాన్ని బాగా ఆర్జించవచ్చునన్నారు.

ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎన్. హక్సర్ మాట్లాడుతూ, ఆహారం వంటి ప్రధాన సమస్య పరిష్కారంతో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసికట్టుగా వ్యవహరించడం మంచిది అన్నారు.

అనంతరం శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో విడివిడిగా సంప్రదింపులు జరపడానికి ముఖ్యమంత్రులు వర్గాలుగా విడిపోయారు.

బీహార్, ఒరిస్సా, తమిళనాడు, కేరళ ముఖ్యమంత్రులు మినహా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశానికి హాజరయ్యారు. ఈ నాలుగు రాష్ట్రాల తరఫున ఆహార మంత్రులు పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార శాఖలలో అవినీతి : శాసనసభలో పలువురి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: వ్యవసాయ సహకార, అటవీ శాఖలలో నానాటికి అవినీతి, లంచగొండితనం, పెచ్చు పెరిగి పోతున్నదని ప్రభుత్వం యీ శాఖలను ప్రక్షాళనం చేసే చర్యలు వెంటనే తీసుకుంటే తప్ప ప్రజలలోయీ శాఖలపై విశ్వాసం ఏర్పడదని నేడు శాసన సభలో పలువురు సభ్యులు విమర్శించారు.

వ్యవసాయ, సహకార, మత్స్య వ్యవహారాల పద్దులపై అభివృద్ధి, పాడిపరిశ్రమల శాఖల పద్దులపై చర్చలలో పాల్గొంటూ సభ్యులు యీ విమర్శ చేశారు

శ్రీ మందపాటి నాగిరెడ్డి (కం) విస్తృత ప్రసంగాన్ని ముగిస్తూ ఎరువుల వర్గాల అభ్యుదయం కోసం ప్రభుత్వ శాఖల మధ్య ఎక్కువ సహకారం సమన్వయం అవసరమన్నారు

శ్రీ వై. వెంకట్రావు (కాం) సస్యరక్షణ కోసం క్రిమి సంహారక మందుల కల్తీ నిరోధం కోసం రైతులకు అధికంగా విత్తనాల సరఫరా కోసం చర్యలు అవసరమని చెప్పారు

శ్రీ ఎం. బాగారెడ్డి (కాం) చెరకు ధర పెంచమని వాదించారు

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (కాం) రైతులకు మేలు రకం విత్తనాలు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు వ్యవసాయ శాఖ రసాయనిక ఎరువుల పట్ల తప్ప కంపోస్టు ఎరువుల తయారీని గూర్చి పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు

శ్రీ సయ్యద్ హసన్ (మజ్లిస్) సహకార శాఖలో విచ్చలవిడిగా పెరిగి పోతున్న లంచగొండితనం ఎట్ల ఆందోళన వెలిబుచ్చారు కట్టుదిట్టంగా నిఘా ఏర్పాటు చేసి అవినీతి అణచివేయాలని కోరారు అటవీశాఖ మంత్రి అవినీతి పరుడు కాదు గాని సమర్థత కొరవడిన వ్యక్తి అని విమర్శించారు ఆయన కార్యదర్శి పైన చాల లంచగొండి ఆరోపణలు ఉన్నవన్నారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాం) రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చాల దెబ్బతిని పోయిందని రైతుల సమస్యలు నానాటికి పెరుగుతున్నవని అన్నారు ప్రతి పంటకు మార్కెట్ లభ్యత ఉత్పత్తిదారుల కర్షలిత పరిస్థితులలో ఉన్నారని చెప్పారు

పంజాబ్‌లో ప్రతి పౌరునికి పుష్కలంగా పాలు అభ్యమయే అభివృద్ధి జరుగాలి మన రాష్ట్రంలో రాయలసీమలో గ్లాసు మంచినీరు కూడా పుట్టడం లేదన్నారు

—:o:—

ఎన్. జి. వో. ల సంఘంపై స్టే

బందరు, మార్చి 8 మార్చి 9 న మచిలీపట్నంలో జరుగవలసిన రాష్ట్ర ఎన్ జి జి ఓ ల సంఘం కార్యవర్గం ఎన్నికలు అక్రమంగా నిలిపివేస్తూ విజయవాడ ఫస్ట్ ఎడిషనల్ మున్సిఫ్ కోర్టు నిన్న ఇంటరిమ్ ఇంజంక్షన్ జారీ చేసింది

తూర్పు కృష్ణా ఎన్ జి జి ఓ ల సంఘం కార్యవర్గం ఈ 9 న విజయవాడలో జరిగే రాష్ట్ర ఎన్ జి ఓ ల సంఘం కార్యవర్గం ఎన్నికలకు ఆటంకం కాకుండా నిలువరించేస్తూ బందరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టు నిన్న ఉత్తర్వులు జారీ చేసింది

(పి)

సహకారసంస్థలలో డబ్బు దుర్వినియోగంపై దర్యాప్తుకు గట్టి యంత్రాంగం : ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 8: రాష్ట్రంలోని సహకార సంఘాలలో డబ్బు దుర్వినియోగం జరిగిన పెక్కు సందర్భాలను గూర్చి దర్యాప్తు జరిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "సమర్థవంతమైన యంత్రాంగాన్ని" త్వరలో ఏర్పాటు చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు శాసనసభలో ప్రకటించారు.

సహకార శాఖమంత్రి శ్రీ బి. సత్యనారాయణ అంతకు ముందు శ్రీమతి జె. శశిభూషణి బాయ్ (ఆర్. పి. ఐ.) అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, సహకార సంస్థల కార్యకలాపాలపై నిఘా వేసి ఉంచేందుకు ఒక బ్యూరోను రిజిస్ట్రార్, ఒక పబ్లిక్ డిస్ట్రిబ్యూటీ సూపరింటెండెంట్‌లతో నిఘా విభాగాన్ని ఒకటి ఏర్పాటు చేయాలని సహకార సంఘాల రిజిస్ట్రార్ ఒక ప్రతిపాదన పంపారని తెల్పారు.

కొన్ని అనుబంధ సంస్థలకు శ్రీ సత్యనారాయణ ప్రత్యుత్తరమిస్తూ రాష్ట్రంలోని 900 సహకార సంస్థలలో డబ్బు దుర్వినియోగం అయిన సందర్భాలు తెలియవచ్చాయనీ, సుమారు ఒక కోటి రూపాయలు దుర్వినియోగమయ్యాయనీ వివరించారు.

—:o:—

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం: శ్రీ పయి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 8 : ఆర్థిక వ్యవస్థలో ప్రయివేట్ పబ్లిక్ రంగాల మధ్య ఘర్షణకు సంఘర్షణకు అవకాశం లేదని పరిశ్రమలు—సివిల్ సప్లయిల శాఖా మంత్రి శ్రీ టి. ఎ. పయి ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన అఖిలభారత నిర్వాహకుల ద్వితీయ వార్షిక సభకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ప్రభుత్వం పార్లమెంటు నిర్దేశించిన సూత్రాలకు పద్ధతి ఆర్థిక వ్యవస్థలో, దాని అభివృద్ధి క్రమంలో ప్రముఖ పాత్ర నిర్వహించడానికి ప్రయత్నం రంగంలో అవకాశమిచ్చారని అంటూ "ప్రణాళిక— అభివృద్ధికి సంబంధించిన సాంఘిక— ఆర్థిక లక్ష్యాలను అమలుపుగా మన ఆర్థిక— సాంఘిక వ్యవస్థలో హెచ్చు భాగం వ్యవహరించవచ్చునని మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కొనసాగించడం కష్టం కాగలదు" అని కూడా స్పష్టం చేశారు.

రెండు రోజులు జరిగే ఈ సభకు వివిధ సంస్థలకు చెందిన 200 మంది నిర్వాహక నిపుణులు పాల్గొంటున్నారు.

చక్కెర అధికోత్పత్తి

బెంగళూరు, మార్చి 8 : దేశంలో చక్కెర ఉత్పత్తి (1974—75) ఇది వరకు ఎన్నడూ జరగనంతగా (45 లక్షల టన్నులు) జరిగిందని అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. కె. సోమయ్య ప్రకటించారు. గత ఏడాది ఉత్పత్తి 39.5 లక్షల టన్నులు రెండేళ్ళ కింద అధికోత్పత్తిగా పరిగణించిన ఉత్పత్తి 42.5 లక్షల టన్నులు.

భారత్—అమెరికా సంబంధాలు మెరుగుపడగలవని రాష్ట్రపతి ఆశాభావం

న్యూఢిల్లీ, మార్చి 8 : అన్ని దేశాలతో, గలగడమే రెండు దేశాల సంబంధాల సారాంశం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.

భారత, అమెరికా దేశాల ప్రజాస్వామిక దేశాలన్న విషయం — ఆ మాటకు వస్తే, ప్రపంచంలోకెల్లా పెద్ద ప్రజాస్వామిక దేశాలని — అమెరికాకు బాగా తెలుసుననీ, అయితే అంతమాత్రం చేత ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు, ఇతర దేశాలతో సంబంధాల కంటే సన్నిహితంగా ఉంటాయనిగాని, సాఫీగా ఉండి తీరుతాయనిగాని కాదని శ్రీ సాక్స్‌బే తెలిపారు.

"కాని విధానాలు రూపొందించుకోవడం లోనూ నిర్ణయాలు చేసుకోవడంలోనూ ఎవరికివారు ఎదుర్కొనవలసి వచ్చే సమస్యలను, పరిగణించవలసి వచ్చే భావాలను మరింత లోతుగా అవగాహన చేసుకోవడం మాత్రం అవసరం.

అందరినీ వేధిస్తున్న సమస్యల నిష్పక్షపాతంలో సమిష్టి లక్ష్యాలు సాధించేందుకు భారత అమెరికా దేశాలు కలసికట్టుగా కృషి చేయడం అవసరమని శ్రీ సాక్స్‌బే అభిప్రాయపడ్డారు.

ఈ లక్ష్యాలు అన్నిటిలోనూ ప్రధానమయినది శాంతి అనీ, "ఇరుగు పొరుగు దేశాలతో శాంతి, ప్రపంచ వ్యాప్తంగా శాంతి" అని ఆయన వివరించారు.

ప్రపంచంలో, ప్రత్యేకించి దక్షిణాసియాలో ఈ లక్ష్యాలను ప్రోత్సహించ గల విధానాలను అనుసరించడానికి తమ ప్రభుత్వం దీక్ష వహించిందని శ్రీ సాక్స్‌బే తెలిపారు.

భారత—అమెరికా దేశాల మధ్య ఇది వరకే ఉన్న బంధాలను మరింత పటిష్టం చేసేందుకు తమ కార్యాలయం కృషి చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పెక్కు రాష్ట్రాల ఏర్పాటు దేశానికి ప్రయోజనకరం కాదు — ప్రధాని వివరణ

రూర్కెలా, మార్చి 8 : పెక్కురాష్ట్రాల ఏర్పాటుచేయాలన్న కోర్కె దేశానికి ప్రయోజనకరమైనదిగా అనిపించే నమ్మకం లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు. ఇక్కడకు సమీపంలోని సుందర్‌గడ్ ఈ సదస్సు జరిగింది.

ఆదివాసుల పరిస్థితి మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని ప్రధాని వివరించారు. వెనుకబడినవర్గాల పరిస్థితి మెరుగుపరచడం కూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇది పరిశ్రమలు ఇప్పటికే కొంత వ్యవధిపడుతుంది.

పూర్తి విప్లవం రావాలంటున్న ప్రతిపక్షాలను ప్రధాని విమర్శించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమిచేశారని ఆమె ప్రశ్నించారు. తాము దేశాన్ని బలపరిచే చేస్తున్నామని ఈ పార్టీలు గుర్తించాలన్నారు.

గిరిజనుల సంక్షేమం కోసం పనిచేస్తామని చాల కొత్త సంస్థలు ఇటీవల ముందుకు వస్తున్నాయని ప్రధాని అన్నారు. వీటిలో కొన్నిటికి ఇతర దేశాలనుంచి ఆర్థిక సహాయం వచ్చినట్టు తమకు సమాచారం చేరింది. ఈ డబ్బును రాజకీయ కార్యకలాపాలకు వినియోగించారని ప్రధాని అన్నారు.

ధరలను తగ్గించడానికి ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి లక్ష్యం కలిగిన ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రధాని వివరించారు.

—:o:—

చల్లపల్లి రైతు నిరాహారదీక్ష

బందరు, మార్చి 8: తిమితాలూకా చల్లపల్లి మండలానికి చెందిన రైతులకు రావలసిన జమాయిలు సుమారు కోటి రూపాయలు వెంటనే ఇప్పించి ఏర్పాటు కోరుతూ కేసాని వెంకటరావు నివ్వటిమంది ఇక్కడి కలెక్టరు కార్యాలయం ముందు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

గత కొద్ది వారాలుగా ఆర్. డి. ఓ. ఫ్యాక్టరీనుండి రైతులకు సొమ్ము ఇప్పించేందుకు కృషి చేస్తూనే ఉన్నారని, ఫ్యాక్టరీలో నిల్వ ఉన్న పంచదార ఒక కోటి 20 లక్షల విలువ చేస్తుందని రెవెన్యూ వర్గాలు తెలుపుతున్నవి.

ఈ రోజు కలెక్టరు శ్రీ వేణుగోపాల్ అధికారులతో చర్చలు సాగిస్తున్నారు.

పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు, సివిల్ సప్లయి శాఖ కమిషనర్‌తో కూడా ఈ విషయం చర్చించారని ఉందని, బకాయిలు సకాలం చెల్లించే పరిస్థితి రాగలదని ఆశిస్తున్నట్టు తెలుస్తున్నది.

బీహార్‌లో కొన్నిచోట్ల "ప్రజా ప్రభుత్వంచే" పన్నులు వసూలు

ఇండోర్, మార్చి 8 : ధుమారి, సవడా, దూసారి జిల్లాకుల్లోను, ధన్‌బాద్ జిల్లాలోను "ప్రజా ప్రభుత్వం" అన్నదే పన్నులు వసూలు చేసినట్టు సర్వోదయ సంఘం నేతిక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

కటిహార్ జిల్లాలో మార్చి 1 నుంచి జిల్లాకు హద్దులలో జనసంఘర్ష సమితులు పన్నులు వసూలు చేస్తున్నట్టు కూడా తెలుపబడింది.

గయా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు బీహారులోని వివిధ జిల్లాలలో ఏర్పాటయిన "ప్రజా ప్రభుత్వం" వసూలు చేయాలన్న బీహార్ సంఘర్ష సమితి నిర్ణయాన్ని సురక్షరించుకుని ఈ చర్య కైకొనబడింది.

జమ్ము విద్యార్థుల దౌర్జన్యకాండ

జమ్ము, మార్చి 8: సుమారు మూడు వందలమంది విద్యార్థులు జమ్ము విశ్వవిద్యాలయం కార్యాలయ విభాగాన్ని ధ్వంసంచేశారు. నినాదాలు చేస్తూ రాళ్ళు రువ్వారు. హాజరు కొరతగా పట్టు విద్యార్థులను పరీక్షలకు కూర్చోనివ్వాలని కోరుతూ వారీ అల్లరిచేశారు.

కాపీ కొట్టనివ్వనందుకు విద్యార్థినుల అల్లరి —పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

ఆసన్‌సోల్, మార్చి 8: స్కూల్ ఫైనల్ పరీక్షలు బహిష్కరించిన బాలికల గుంపును, మరికొంత మంది బయటివారిని చెదరగొట్టడానికి పోలీసులు నిన్న మధ్యాహ్నం బాష్పవాయువును ప్రయోగించారు. ఈరు నెల్లిణుము కేంద్రాలలో పరీక్షలు వ్రాసే బాలురను బలవంతంగా బయటికి తీసుకువచ్చారు. అలా కేంద్రంపై దాడి చేసి దాన్ని పాడు చేశారు. ఇక్కడ కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులు, ఇతరులు ఇరవైమంది గాయపడ్డారు.

అయితే అసలు అల్లరి పరీక్షల మొదట లోనికి ప్రవేశించింది. పరీక్షలో కాపీ కొట్టడానికి అనుమతించనందుకు నిరసనగా పలు కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలను వ్రాయకుండా బయటికి వచ్చివేశారు.

కొన్ని కేంద్రాలలో విద్యార్థినులు అసభ్యకరమైన భాషను కూడా ఉపయోగించారనీ పరీక్ష హాలులో నాలుగు పరీక్ష హాలు వద్ద పోలీసులు వచ్చి పోవలసి వచ్చిందనీ అధికార వర్గాలవారు చెప్పారు.

ఈ సందర్భంగా ఇంతవరకు ఏమంటి అరెస్టు చేశారు.

రాణిగంజ్ నుంచి వచ్చిన ఒక సమాచారం ప్రకారం పరీక్షలలో గట్టి నిఘాకు నిదర్శనగా బెంచీలు, బ్లాక్ బోర్డులు మొదలైన వాటిని విద్యార్థులు మీరి దేవ అల్లరి చేశారు అని రాసింది. ఒక పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరుపై రాయి రెబ్బ తగిలింది. ఇంటర్మీడియట్ పరీక్షలు వాయిదా పడకుండానే జరిగాయి.

ఎన్. జి. వో. ల సంఘంపై స్టే

బందరు, మార్చి 8 మార్చి 9 న మచిలీపట్నంలో జరుగవలసిన రాష్ట్ర ఎన్ జి జి ఓ ల సంఘం కార్యవర్గం ఎన్నికలు అక్రమంగా నిలిపివేస్తూ విజయవాడ ఫస్ట్ ఎడిషనల్ మున్సిఫ్ కోర్టు నిన్న ఇంటరిమ్ ఇంజంక్షన్ జారీ చేసింది

తూర్పు కృష్ణా ఎన్ జి జి ఓ ల సంఘం కార్యవర్గం ఈ 9 న విజయవాడలో జరిగే రాష్ట్ర ఎన్ జి ఓ ల సంఘం కార్యవర్గం ఎన్నికలకు ఆటంకం కాకుండా నిలువరించేస్తూ బందరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టు నిన్న ఉత్తర్వులు జారీ చేసింది

(పి)

అమెరికాతోపాటు ఇతర దేశాలనుంచి కూడా పాకిస్తాన్ ఆయుధ సహాయం పొందే యత్నం

రావల్పిండి, మార్చి 8: పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు పునరుద్ధరించక, తమ దేశం ఇతర దేశాల నుంచి సైనిక పరికరాలు కొనుగోలు చేసే అవకాశాలు అపరిమితం కలుగబోదని ప్రధానమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో అన్నారు.

యు. పి. ఐ. విలేకరికి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, పరస్పర ప్రయోజనాలపై పాకిస్తాన్, ఇరాన్‌లు సంయుక్తంగా ఆయుధ ఫ్యాక్టరీ నెలకొల్పే అవకాశం లేదని కూడా స్పష్టం చేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సహాయంపై నిషేధం పుట్టి, గత ఏడు సంవత్సరాలలోను పాకిస్తాన్ ఫ్రాన్స్ నుంచి, మరి కొన్ని దేశాల నుంచి ఆయుధాలను కొనుగోలు చేసినట్టు భుట్టో చెప్పారు.

ఇప్పుడు ఆ ఆంక్షలు సడలిపోయినా, ఇతర దేశాలనుంచి ఆయుధాల కొనుగోలును తాము మానివేయబోమని, అయితే, పాకిస్తాన్ తన సైనిక అవసరాల కోసం ప్రధానంగా అమెరికాపై ఆధారపడుతుందని ఆయన అన్నారు.

భారతదేశంతో ఆయుధ పోటీకి దిగడంతో పాకిస్తాన్‌కు ఎంతమాత్రం అవకాశం లేదని ఆయన చెప్పారు. పాకిస్తాన్‌కు ఆయుధసహాయంపై నిషేధాన్ని అమెరికా ఎత్తివేయడం, అమెరికా, పాకిస్తాన్ అణ్వాయుధ్వస్త్రాలు దుకుండంలో నిర్మించిన ప్రయోగ కేంద్రాలను ధ్వంసం చేయడమే ఇరాన్ కారణమని ఆయన అన్నారు.

అమెరికా నుంచి ఇతర దేశాల నుంచి పాకిస్తాన్ ఆయుధాలు పొందడంతో పాటు, పాకిస్తాన్— ఇరాన్‌లు కలసి ఆయుధ కర్మాగారం నెలకొల్పే అవకాశాన్ని వార్త అసత్యమని ఆయన అన్నారు.

ఇరాన్ రాజు ఇటీవల శ్రీ భుట్టోకు అతిథిగా మూడు రోజులు పాకిస్తాన్‌లో గ్రామీణ పర్యటన జరిపారు. పాకిస్తాన్— ఇరాన్‌ల మధ్య విదేశాంతరాలేవీ లేవని భుట్టో చెప్పారు.

భూకంపం: 11 మంది మృతి

షిల్లాంగ్, మార్చి 8 : గత అయంత్రం మన్మథకు 90 కిలోమీటర్ల దూరంలో బ్రహ్మపుత్ర నది ప్రక్కనున్న పట్టణం ప్రమాదంలో 11 మంది మరణించారు. మరణించినవారంతా ఒక స్త్రీ కూడా ఉంది. వారిలో నాలుగుమంది లక్కడక్కడే మరణించారు. వారు ప్రయాణం చేస్తున్న ట్రక్కుబోల్తా పడింది. గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లగా యిద్దరు గాయాలతో మరణించారని పోలీసులు పేర్కొన్నారు.

—:o:—

బొంబాయి, మార్చి 8: మహారాష్ట్రంలో చక్కెర పరిశ్రమకు సహాయంగా రిజర్వు బ్యాంకు నుంచ

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ సిస్టమ్

వారు బి. బి. ఎం. కంప్యూటర్ మరియు మే నే జి మెం ట్ కోర్సులు విశాఖపట్నం, కాకినాడ, విజయవాడలలో ప్రారంభించుచున్నారు. ఇంటర్వ్యూ మరియు టెస్టు జరిపి కొద్దిమందిని మాత్రమే సె ల క్టు చేయుదుము. వివరములకు 55 పైసల స్టాంపులు జతపరచి వ్రాయండి.

కం ప్యూ టు ర్ కో ర్సు లు

ఢ్వారకా లాడ్జి, కలక్టర్ ఆఫీసు ఎదుట, విశాఖపట్నం-2.

ఆం ధ్ర ప్ర దే శ్ ప్ర భు త్వ ము

ప్ర జా ప ను ల శా ఖ

టెండరు నోటీసు నెం.19/74-75 ఆఫ్ ఇరిగేషన్ సర్కిల్ నెం. 3 నిజామాబాద్. టెండర్లు స్వీకరించు గడువు పొడిగింపు విషయమై :—

ఈ ఆఫీసు Lr. No. TS1/106/Misc/9778/10 dated 25-1-1975 నెం 19/74—75 టెండరు నోటీసులో తెలియపర్చిన పనులకై దరఖాస్తులు స్వీకరించుటకు, టెండర్లు స్వీకరించుటకు గడువు తేదీలు ఈ క్రింది విధంగా పొడిగించబడినవి

I. ప ని పే రు :—

(1) మెదక్ జిల్లా. జహీరాబాద్ తాలూకా. గడ్గరపల్లి గ్రామం పెద్దవాగు ప్రాజెక్టు యొక్క స్పిల్‌వే నిర్మాణము

(2) మెదక్ జిల్లా, జహీరాబాద్ తాలూకా, గడ్గరపల్లి గ్రామం పెద్దవాగు ప్రాజెక్టు యొక్క మట్టికట్టను ధృఢపర్చుటకు మరియు సర్ప్లస్‌వీర్కు ఛానల్ త్రవ్వుట.

II. దరకాస్తులు, టెండర్లు స్వీకరించు తేదీలు

(1) టెండరుషెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు స్వీకరించు తేది: 20—3—1975.

(2) టెండరుషెడ్యూళ్ళు జారీచేయబడుకాలపరిమితి: 24.3.75 & 25.3.75.

(3) టెండర్లు స్వీకరించు ఆఖరు తేది 29—3—75. సా: 3 గం.ల వరకు. టెండరు నోటీసులోని యితర నిబంధనలలో మార్పు లేదు.

[సం.] డి. రాజేంద్రకుమార్,
సూపరింటెండింగు ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
ఇరిగేషన్ సర్కిల్, నిజామాబాద్.

DIPR & T. 301/Advt/75

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు నెం.9/74-75

ఈ క్రింద వివరించిన పనులకు సీలుచేసిన టెండర్లను సివిల్ ఇంజినీర్, ఏపిఎస్ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్ వారు రిజిస్టర్డు పి. డబ్ల్యు.డి., (ఆర్ అండ్ బి), రైల్వేస్ మునిసిపాలిటీలకు చెందిన కంట్రాక్టర్లనుండి కోరుచున్నారు. టెండర్లను తన కార్యాలయంలో సివిల్ ఇంజినీర్‌వారిచే ఈక్రింద తెలిపిన తేదీలలోను 3 గంటల వరకు స్వీకరించి అదే రోజులలో సా. 3—30 గంటలకు తెరువబడును టెండరుషెడ్యూళ్ళ గడువు తేదీలకు 10 రోజులు ముందు నుంచి సివిల్ ఇంజినీర్, ఏ పి ఎస్ ఆర్ టి సి, హైదరాబాద్—20 వారి ఆఫీసునందు లభించును.

వ.నెం.	పనివివరములు	కాంట్రాక్టు విభాగము	ధరావతు	టెండరు షెడ్యూలు ఖరీదు	టెండర్లు తెరచు తేది
			రు	రూ—పై	
1.	అనంతపూరుజిల్లా పెనుకొండవద్ద బస్ స్టేషను నిర్మాణము.	కే 2	6200	20—00	20—3—75
2.	మంచిర్యాల వద్ద బస్ స్టేషన్ నిర్మాణము	కే 2	6400	20—00	20—3—75
3.	హైదరాబాద్—టైర్ రిట్రేడింగ్‌షాపువద్ద కొన్ని బిటుమిన్ సివిల్ ఇంజినీరింగ్ పనుల నిర్మాణము.	కే 2	1050	10—50	20—3—75
4.	జడ్చర్ల వద్ద బస్ స్టేషన్ నిర్మాణము	కే 2	4400	20—00	20—3—75
5.	నిర్మల్‌వద్ద బస్ స్టేషన్ నిర్మాణము.	కే 2	10700	20—00	24—3—75
6.	కథ,రీజినల్ వర్క్‌షాప్పువద్ద మానవరి వర్క్స్ నిర్మాణము.	కే 2	74000	100	24—3—75
7.	హైదరాబాద్‌వద్ద సెంట్రల్‌వర్క్‌షాప్స్‌వద్ద పెయింటుషెడ్డుకు మానవరి పనులు వాషింగ్ స్టైన రూఫ్ నిర్మాణము	కే 2	1000	20—00	24—3—75
8.	దిల్‌కుశ్‌నగర్‌వద్ద క్రమబద్ధీకరణ నిర్మాణము మరియు సోలింగ్ మెటలింగ్ పనులు	కే 2	1000	20—00	24—3—75
9.	విజయవాడవద్ద డి ఎస్ (8) వార్డుకు అదనపు షెడ్డు నిర్మాణము.	కే 2	1000	10—00	24—3—75
10.	ముషీరాబాద్ వద్ద టైరురిట్రేడింగ్ షాప్‌కు అదనపు మరాతులు సివిల్ వర్క్స్	కే 2	1000	50—00	24—3—75
11.	ముషీరాబాద్ వద్ద టైరు రిట్రేడింగ్ షాప్స్‌కు రీవైరింగ్, ఎలెక్ట్రిఫికేషన్‌పనులు	కే 2	1000	50—00	24—3—75
12	ఒంగోలు వద్ద గ్యారేజి షెడ్డుకు, మానవరి పనులు మరియు పాండే షర్ల నిర్మాణము	కే 2	1400	50—00	24—3—75

ఆర్ టి సి లో రిజిస్టరుకాని కాంట్రాక్టర్లు కూడా టెండరు ఫారములు కొనుటకు తగినంత ముందుగనే, సాక్ష్యాన్ని, అనుభవము, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్సు దాఖలుచేసి రిజిస్ట్రేషను రుసుం రు. 25—00 లు చెల్లించి, తమ పేర్లు నమోదుచేసుకొన్న తర్వాత టెండర్లు పెట్టవలెను. ధరావతుడబ్బును ఏ పని రోజులోనైనను శనివారం మిదటా 13.30 గం.లోపు పేమాస్టర్ అండ్ క్యాషియర్, ఏ పి ఎస్ ఆ ర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్ వారి ఆఫీసు నందు చెల్లించి, వారి నుండి పొందిన రసీదును టెండరుషెడ్యూలుకు జతపరచవలెను. చెక్కులు అంగీకరింపబడవు. ధరావతుచెల్లించనిదే టెండర్లు అమోదింప బడవు. ఏ కారణము చూపకుండ ఏ టెండరునైనను లేక అన్నింటిని నిరాకరించుహక్కు ఈ క్రింది సంతకపుదారునిచే రిజర్వుచేసుకొనబడినది. పోస్టుద్వారా టెండరు షెడ్యూళ్ళు పొందదలచిన కంట్రాక్టర్లు పోస్టేజి నిమిత్తం అదనంగా రు. 1.50లు చెల్లించవలెను.

పై పనులకు సంబంధించిన డ్రాయింగులను ఖరీదు నిమిత్తము ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హైదరాబాద్ మరియు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసు వద్ద లభించును.

సివిల్ ఇంజినీర్,
ఏ పి ఎస్ ఆర్ టి సి, హైదరాబాద్.

కా వ లె ను

త్వరలో వెలువడనున్న 'జనప్రభ' దిన పత్రికలో పని చేయుటకు తెలుగు కంపోజిటర్లు కావలెను. ఏ అనుభవం, వయస్సు, చదువు, జీతం వగైరాలు తెల్పుతూ తేదీ 20.3.75 లోపుగా వ్రాయండి.

జనప్రభ — అనంతపురం

వ్యా పా ర ము

చైన్ లింక్,ఫెన్సింగ్, హెక్సాగోనల్ వైర్ నెట్టింగ్, వైర్ మెష్, ఎక్స్‌పాండెడ్ మెటల్, సంప్రదించండి—" ఆంధ్ర ఎక్స్‌పాండెడ్ మెటల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, సనత్‌నగర్, హైదరాబాదు. ఫోన్:46331.

కలం స్నేహితులు

విజ్ఞానాన్ని విస్తృతపరచుకొనడానికి, విద్య వ్యాపార విషాదాది విషయాలలో పరస్పర సహకారానికి స్త్రీపురుషులు స్నేహాన్నిమీకు ఏర్పరచ నిచ్చండి. వివరాలకు 25 పై. స్టాంపు పంపండి. అభ్యుదయ కలం స్నేహితుల సంఘం, అప్పర్ రెల్లి స్ట్రీట్, విశాఖపట్నం-1.

పు స్త క ము లు

1. గ్రామమునసబుల పరీక్షా దర్పణము. 1,2 భాగములు వెల రు. 5—50.
2. గ్రామకరణముల పరీక్షా దర్పణము. 1,2 భాగములు వెల రు. 8—00.
3. సర్వే జంత్రి వెల: రు. 5—00.

పై పుస్తకములకు పోస్టేజి అదనం.

బాలసరస్వతీ బుక్ డిపో, మద్రాసు—1.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్ళలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్రవారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై నిత్యకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
ఇంపాల్లు	గుంటూరు జిల్లా
చేత్రోలు	"
నందూరు	"
పందివెలుగు	"

మేనేజర్, ఆంధ్రపత్రిక

అ మ్మ క ము న కు

విశాఖపట్నంలో అన్ని అధునాతన సదుపాయములు మంచి వ్యాపారము కలిగిన పేపర్ బేగ్ ఇండస్ట్రీస్, ప్రింటింగ్ ప్రెస్‌తో సహా అమ్మకమునకు కలదు. కొనగోరువారు క్రింది అడ్రస్‌లో సంప్రదింపవలెను.

K. Manohar, B.Sc (Hons),
M.I.G-C4, T.P.T. Colony,
Visakhapatnam-13

అ మ రా పు ర ం పు ర పా ల క సం ఘ ం

Roc. E 5321/75 dt. 6—3—75

టెం డ రు నో టీ సు

ఈ దిగువ సదహరించిన పనికి సీలువేసిన టెండర్లు 5—3—75 వ తేదీ మంగళ వారం సాయంకాలం గం. 4—00 వరకు ఈ దిగువ సంతకపు చేసిన వారిచే స్వీకరించబడి అదే రోజు సాయంకాలం గం. 4—30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువ బడును. టెండరు చేయగోరువారు షెడ్యూలు వగైరాలకు 24—3—75 వ తేది సోమవారం గం. 4—00 ల వరకు మున్సిపల్ ప్రాజెక్టరోషెడ్యూలు 1కి రు. 5—15 చొప్పున చెల్లించి పొందవచ్చును. టెండరుదార్లు అవసరమైన డిపాజిట్టు ముందుగా చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	పనివివరము	తేవలసినవరుకు	ధరావత్తుసొమ్ము
1.	విజయవాడ కృష్ణాసిమ్మెంటు ఫ్యాక్టరీ (తాడేపల్లి) నుండి అమలాపురం మున్సిపల్ ఆఫీసు గోడవుడు వరకు రవాణాచేసి అప్పచెప్పుటకు ఏ గు ను తి దిగుతో సహా	55 టన్నులు సిమ్మెంటు	రు 100/—

/సం/ కె వెంకటరెడ్డి
కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు,
అమలాపురం మున్సిపాలిటీ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల [ప్రాజెక్టు] విభాగము] శాఖ,

శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, మెకానికల్ సర్కిల్
కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్

టెండరు నోటీసు నెం DM 5/TP/14/1974—75.

ఈ క్రింద తెలియ పర్చిన సామగ్రిని సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లను సూపరింటెండింగు ఇంజనీరు, మెకానికల్ సర్కిల్, (శ్రీశైలంప్రాజెక్టు, (శ్రీశైలం డామ్ సైట్ పోస్టు—518102, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే, వారి కార్యాలయంలో 11.4.75 సా: 3—30 గంటల వరకు స్వీకరించెదరు. టెండర్లు అదే రోజు సా: 4 గంటలకు సూపరింటెండింగు ఇంజనీర్, (శ్రీశైలంప్రాజెక్టు వారిచేగాని లేక వారిచే నియమితులైన అధికారిచేగాని ఆ సమయమునకు హాజరైన టెండరర్ల సమక్షంలో తెరచెదరు.

వ. నెం.	సామగ్రి వివరములు	కావలసిన పరిమాణము	డెలివరి కాలము	ధరావతు	సేల్సుటాక్స్‌లో చేర్చి టెండరు షెడ్యూలు ఖరీదు
1.	ఐఎస్ఎస్‌కు అనుగుణంగా'ఏ' తరగతిచెందిన ఎం. ఎస్. పైపులు సరఫరా చేయుట. పైపులకు రెండు చివర్ల యందు స్క్రూచేయబడి ఒక పైపు సాకెట్ అమర్చియుండ వలెను. (ఏ) 15మి.మీ నుండి50 మిమీ వరకువివిధపైజులలో (బి) 8"వ్యాసం. బ్లాక్‌స్టీల్ ట్యూబులు(పైపులు)	9120 మీటర్లు 166 మీటర్లు	1 నెం	రూ 1900	రూ—పై 15—65
2.	(ఏ)నాణ్యమైన మెత్తని నాటుకలప చెక్కలు,బాట్‌అగ్గేపు,నేరేడు హామిడి స్లీపర్లు (బి)టేకుకలపచెక్కలు,రీపర్లు (సి)సరివిదూలములు4" నుండి 6" వ్యాసం, 15' నుండి 18' పొడవు	1870 ఘ.అ. 60ఘ.అ. 500నెంబర్లు	1 నెం	2000	15—65

ఎట్టి పరిస్థితిలో తిరిగి యివ్వనటువంటి టెండరుడాకుమెంట్ల ఖరీదును లాభముగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్టోర్స్ డివిజన్, (శ్రీశైలంప్రాజెక్టు, (శ్రీశైలం డాకు ఆఫీస్ పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నుండి ఏ పనిరోజులోనైనను 15—3—1975 నుండి 7—4—75 వరకు పొందవచ్చును. వీనిని పోస్టులో పంపరు. అయితే ప్రత్యేకంగా కోరుతూ రు.3—00లు నిలువగల పోస్టల్ స్టాంపులను సూపరింటెండింగ్ ఇంజినీర్, పర్చసల్ అసిస్టెంటు, మెకానికల్ సర్కిల్, (శ్రీశైలం ప్రాజెక్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి పంపి పోస్టు ద్వారా పొందవచ్చును.

గమనిక:—(1)సివిల్ ఇంజినీర్ ((ప్రాజెక్టు) (శ్రీశైలంప్రాజెక్టు, హైదరాబాద్‌వారి వద్ద రు. 50,000లు శాశ్వత డిపాజిటు చెల్లించియుండి నిర్ణీత ఫారములో బాండువ్రాసియున్న టెండర్లు ధరావతును రు. 1250(ఒక వెయ్యి రెండు వందలు, యాభై రూపాయలుమాత్రం) 1వ ఐటమునకును, రు. 1325 (ఒక వెయ్యి మూడువందల ఇరవై యైదు రూపాయలు మాత్రం) 2వ ఐటమునకు చెల్లించిన చాలును.

గమనిక :—(2) విజయము పొందిన టెండరరు, చీఫ్ ఇంజినీర్ (ప్రాజెక్టు),(శ్రీశైలం ప్రాజెక్టు, హైదరాబాద్‌వారి వద్ద రు. 50,000 లు శాశ్వత డిపాజిట్టు చెల్లించియుండని యెడల 1వ ఐటమునకు రు. 1250 2వ ఐటమునకు రు. 1325 లను అధనపు ధరావత్తు సొమ్మును బ్యాంకు గ్యారంటీ రూపంలో రు. 22.50 పై. స్టాంపు పేపరుపై రిజర్వు బ్యాంకు గ్యారంటీ గల ఏదేని షెడ్యూలు బ్యాంకు నుండి పొందిజమచేయవలయును. బ్యాంకు గ్యారంటీని పే అండ్ అకవుంట్సు ఆఫీసరు, (శ్రీశైలంప్రాజెక్టువారి పేర్న పొందవలెను.

[సం] బి. కోటయ్య.
సూపరింటెండింగు ఇంజనీరు,
మెకానికల్ సర్కిల్, (శ్రీశైలం ప్రాజెక్టు

వెనుకబడిన ప్రాంతాలలో కొత్త రైలు మార్గాలు

— లోక్‌సభలో సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 8 : కొత్త రైల్వే మార్గాలను—ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో—వేయాలనీ, పీటర్ గేజిని బ్రాడ్ గేజిగా మార్చాలని లోక్‌సభలో రైల్వే బడ్జెట్‌పై నిన్న— ఆఖరి రోజు చర్చలో పాల్గొన్న అన్ని పక్షాల సభ్యులు గట్టిగా కోరారు. బ్రాంచి లైన్‌లలో బదులే రైళ్లలో లైట్లు గాని, ఫ్యాన్ గాని ఉండడం లేదనీ, రైల్వే లోగోలను పరిరక్షణ చేయడం లేదని సభ్యులు చెప్పారు.

రైల్వేమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ సోమవారంనాడు జవాబు ఇస్తారు.

శ్రీ ఎస్. ఎస్. పాఠి (కాం.) మాట్లాడుతూ బ్రాంచి లైన్‌ల రైళ్లలో కూలీలు, కాన్స్టేబుల్స్ మొదటి తరగతి పెట్టెలలో ప్రయాణం చేస్తున్నారనీ, టిక్కెట్లు తనిఖీ లేదనీ అన్నారు. ఈ రైళ్లలో మొదటి తరగతి పెట్టెలను రెండవ తరగతిగా మార్చాలని సూచించారు.

కొత్త రైలుపటర్లాలను వేయటలని శ్రీయుతులు డి. కె. పాండా (సి. పి. ఐ.) సన్నానాల్‌చరుపాల్ (కాం.), ఒ. ఎస్. బేర్వా (కాం.), రామకృష్ణారెడ్డి (కాం.) ప్రభృతులు కోరారు. ఢిల్లీ, హైదరాబాద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్‌ను వేయాలని శ్రీ రెడ్డి సూచించారు.

రైల్వే సిబ్బందిలో ఉద్యోగాలను కోల్పోయిన వారికందరికీ తిరిగి ఉద్యోగాలనీయవలసిందని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (సి.పి.ఐ.) కోరారు. ఉద్యోగుల పట్ల కారుణ్య భావంతో వ్యవహరించడం వల్ల మంచి వాతావరణం ఏర్పడగలదనారు.

రైల్వే ఉద్యోగాలలో షెడ్యూల్డ్ తరగతులకు, షెడ్యూల్డ్ తెగలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని శ్రీ రామసూరజ్ ప్రసాద్ (కాం.) అన్నారు.

అయిదవ ప్రణాళికలో రైల్వేలకు కేటాయించిన 1400 కోట్లు మొత్తము సముద్రంలో నీటి చుక్క మాత్రమే అన్నారు. కొత్త ప్రాంతాలలో రైలుమార్గాలను వేయాలన్నారు.

శ్రీ వెంకటసుబ్బయ్య (కాం.) మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వాల చేత రైల్వే కాలనీలో చౌక దుకాణాలను కేంద్రం ఏర్పాటు చేయించాలని కోరారు.

మ హా రా ష్ట్ర కమతాల చట్టం: సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మార్చి 8 : మహారాష్ట్రలో ప్రముఖులు వ్యక్తుల కమతాలను గరిష్ట కమతాలను నిర్దేశిస్తూ మిగులు భూములను పేదలకు పంచిపెట్టడాన్ని లక్ష్యిస్తూ గనుక చట్టం రాజ్యాంగరీత్యా చెల్లుతుందని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. మిగులు భూములను పంపిణీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకసంస్థ అజమాయిషీ కింద వానిని వుంచడాన్ని కూడా వ్యవసాయ సంస్కరణ కింద పరిగణించి రాజ్యాంగంలోని 31 (ఎ) సూత్రం రక్షణ దానికి వుంటుందని స్పష్టం చేసింది.

—:o:—

వెండి, బంగారం ధరలు

మార్చి 8:

బొంబాయి మార్కెట్		
వెండి రెడీ	రు.	1033—00
బంగారం	రు.	546—00
కలకత్తా మార్కెట్		
వెండి రెడీ	రు.	1025—00
హైదరాబాదు మార్కెట్		
వెండి 1 కిలో	రు.	1050.00
10 గ్రా.	రు.	10.75

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

నో టి ఫి కే ష న్

ఇండుమూలాలముగా యీమధ్యనుండి తెలియచేయుటము ఏమనగా చిత్తూరులో శ్రీ గంధపు డిపో నందు 10.2.75 వ తేదీ జరుగునట్లుగా ప్రకటించబడిన శ్రీ గంధపు వేలము అనేరోజున బెంగళూరులో శ్రీ గంధపు అడ్వయిజరీ బోర్డు మీటింగు వున్నందువలన 12.3.75 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుపునట్లుగా మార్చడమైనది.

అన్నరు హుస్సేను,
జిల్లా అటవీ శాఖాధికారి
చిత్తూరు పశ్చిమ విభాగము
చిత్తూరు. ఆంధ్రప్రదేశ్

DIPR & T. 821/Advt/75

వర్ణాంతర వివాహాలకు ప్రత్యేక బహుమతులు

తేది 15—4—74 తో గల జి. ఒ.ఎం. ఎస్. నెం. 546, ఉద్యోగ, సాంఘికసంక్షేమ (బి) శాఖ ఉత్తర్వులనుసరించి, వర్ణాంతర వివాహాలకై ప్రత్యేక బహుమతులుమంజూరు చేయుటకు, కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి, మచిలీపట్నం వారు దరఖాస్తులను 15—3—75 వరకు స్వీకరించెదరు.

వర్ణాంతర వివాహములు చేసుకున్న సందర్భములో దంపతులలో ఒకరు షెడ్యూలు కులములకు చెందినప్పుడు 1000 వంతునను దంపతులలో ఒకరు వెనుకబడిన తెగలకు చెందినపుడు రు. 500 వంతునను ఈ గ్రాంటు మంజూరు చేయబడుతుంది. అయితే ఈ వివాహములు 15—7—74 తేదీన, అటు తరువాత జరిగినవై యుండవలెను. మరియు దరఖాస్తులతోబాటుగా వర్ణాంతర వివాహము జరిగినట్లు ఒక గెజిటెడ్ అధికారి జారీ చేసిన సర్టిఫికేట్‌ను,లేదా ఆ వివాహము రిజిస్ట్రేషనుతో రిజిస్ట్రార్‌వారు ఏ తేదీన వివాహమైనది,వారి కులములు తెలియజేస్తూ జారీ చేసిన సర్టిఫికేట్‌ను జతపర్చి తప్పకపంపవలెను.

ఈ గ్రాంటును కుటుంబ స్థావరకు అవసరమైన అత్యవసరమైన సామగ్రిరూపంలోనూ మరియు రు. 200 వరకు ధనపరులు కోరేక్షణంలో నగదురూపంలోనూ యివ్వబడు తుంది. పెళ్ళికుమార్తె భర్త్ర విహీనా అయి లేదా పెళ్ళికుమారుడు భార్యా విహీనుడైన సందర్భములలో తప్ప ఈగ్రాంటు ఒకసారి మొదటి వివాహ సందర్భంలో మాత్రమే యివ్వబడును.

(సం) సి. శివ శరణయ్య,
జిల్లాసాంఘిక సంక్షేమాధికారి (జివిల్)
కృష్ణా, మచిలీపట్నం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్ర క ట న

1975 జనవరిలో వార్తాపత్రికలలో వెల్లడిన ప్రకటనకు దరిమిలా, ప్రభుత్వ డిగ్రీ/జూనియర్ కళాశాలలో రాష్ట్రంలోనిఆంధ్ర ప్రాంతంలో తాత్కాలికంగా జూనియర్ లెక్చరర్ల నియమమునకై, పొలిటికల్ సైన్సు, పబ్లిక్ ఆడ్మినిస్ట్రేషన్, హిస్టరీ, ఎకనమిక్స్ ఇంగ్లీషు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీలో మొదటి లేక రెండవ తరగతిసోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీనిపుండి,50%కు తక్కువ లేకుండా సదరు సబ్జక్టులలో మార్కులు పొంది, ఆంధ్రప్రాంతంలోని గుర్తింపబడిన పాటశాలలో కేడర్‌లతో నిమిత్తములేకుండా టీచర్లుగా పనిచేస్తూ తేది 1 జూలై 1975 నాటికి 40 సంవత్సరములకుతోపు వయసుగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు వారి పై అధికార్ల ద్వారా పంపవలసిందిగా కోరడమైనది. దరఖాస్తు కాపీ ఒకదానినివారసరి జాయింట్ డైరెక్టర్ లవ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ II వారికి క్రిందినివరములతోనూ పంపవలెను.

(1) పేరు
(2) పుట్టిన తేది
(3) హోదా, జీతంస్కేలు, (పోస్టు (గ్రాడ్యుయేషన్, అర్హతలు, పొందిన తరగతి/డివిజన్, మార్కుల శాతం, సబ్జక్టులు.)
(4) ఖరగపులు నిర్వహించుటకు ఏ భాషా బోధనలో అర్హత పొందినది.
(5) ప్రస్తుత సర్వీసు వివరములు(శాశ్వత పై నదా/గుర్తింపు ప్రొబేషనరు/ ప్రొబేషనరు/ తాత్కాలికము.)

గమనిక :—లోగడ ఆఖరీచేసిన నోటిఫికేషన్ ననుసరించి దరఖాస్తు చేసియున్న ఉపాధ్యాయులు తిరిగి దరఖాస్తు చేయవలసరంలేదు

(2)దరఖాస్తులు పంపేటప్పుడు మనేజిమెంటు, పుట్టినతేదినితనిఖీ చేసి, సరిగా పున్నవో లేవో ధృవ పర్చవలెను. మరియు సదరు ఉపాధ్యాయుల నడవడిక సంతృప్తికరంగా వున్నది లేనిది తెలియ పర్చవలెను.

జాయింట్ డైరెక్టర్ ఆఫ్
పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్

DIPR & T. 300/Advt. 75

ఆం ధ్ర ప్ర దే శ్ ప్ర భు త్వ ము

ప్ర జా ప ను లు, ర హ దా రు లు మ రి యు భ వ న ము ల శా ఖ,

సూపరింటెండింగు ఇంజినీరువారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు. నెల్లూరు.

టెలిఫోను నెంబరు 1085.

చిట్ టెండరు నోటీసు నెం. 21/74-75 తేది 22-2-75

సీలుచేసిన టెండర్లు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములశాఖ నెల్లూరు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారిచే యీ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా నూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి 28—3—75 మధ్యాహ్నము 3 గంటల వరకు (బి. యన్. టి.) నెల్లూరులో వారి కార్యాలయము పద్ద తీసికొనబడును. టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 3—30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచేగాని, వారి ద్వారా అధికారము పొందిన వారిచేగాని తెలుపబడును

టెండరుషెడ్యూలు కోరువారు తాము సివిలు పనులకు సరియగు క్లాసులో కాంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజా పనులశాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

వరుస నెం.	ప ని యొ క్క పేరు	ప్రథమధరావతు సొమ్ము చలానాలేక బ్యాంకు డ్రాఫు	బ్యాంకు గ్యారంటీ	పనికిసంబంధించినవిగ్రిక్యూటివ్ ఇంజనీరు	టెండరుషెడ్యూలుఖరీదు అమ్మకపుపన్ను పన్నుతోసహా	పనిపూర్తి చేయుకాలం	టెండరుపెట్టి అర్హతకల్గినన్లాసు కాంట్రాక్టర్లు
1.	2	3	5	5	6	7	8
1.	ఒంగోలు—సంద్యాలరోడ్డు కి.మీ.46.40 నుండి 54.00 వరకు ప్రత్యేక మరమత్తులు చేయుట	రూ 4650	రూ 3100	ఒంగోలు	రూ 103.00	9 నెలలు	I నుండి III
2.	పందిళ్ళపల్లి—మోటుపల్లి రోడ్డు స్థిత్వ 0/0 నుండి 4/7 వరకు (చేయవలసిన రోడ్డు 0/6 నుండి 4/7 వరకు) రోడ్డు చేయుట.	7800	5200	ఒంగోలు	103.00	12నెలలు	I నుండి III
3.	మద్రాసు—కలకత్తా రోడ్డు కి.మీ.294.225 నుండి 320.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	2850	1900	ఎస్.హెచ్. ఒంగోలు	72.10	9 నెలలు	I నుండి III
4.	ఒంగోలు —సంద్యాల రోడ్డు కి.మీ. 1.30 నుండి 3.50 వరకు రోడ్డును వెడల్పు చేయుట.	1500	1000	ఒంగోలు	72.10	6 నెలలు	I నుండి III
5.	ఒంగోలు —సంద్యాల రోడ్డు కి.మీ. 3.50 నుండి 5.00 వరకు రోడ్డును వెడల్పు చేయుట.	1050	700	ఒంగోలు	72.10	6 నెలలు	I నుండి III
6.	ఒంగోలు —క్రొత్తపట్నం రోడ్డు కి.మీ. 1.21 నుండి 17.71 వరకు ప్రత్యేక మరమత్తులు చేయుట.	5250	3500	ఒంగోలు	103.00	9 నెలలు	I నుండి III
7.	ఒంగోలు —సంద్యాల రోడ్డు కి.మీ.142. నుండి 157.40 వరకు ప్రత్యేక మరమత్తులు చేయుట.	4950	3300	ఒంగోలు	103.00	9 నెలలు	I నుండి III
8.	దేవరాజగుంట్ల—పెద్దరపేడు— చిప్పడోర్నాల రోడ్డు కి.మీ. 0.00 నుండి 19.20 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	2100	1400	ఒంగోలు	72.10	9 నెలలు	I నుండి III
9.	కంభం—పాపినేనిపల్లి రోడ్డు కి.మీ.11. 20 నుండి 15.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	2700	1800	ఒంగోలు	72.10	9 నెలలు	I నుండి III
10.	కంభం—పాపినేనిపల్లి రోడ్డు కి.మీ.2.20 నుండి 4.40 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	1500	1000	ఒంగోలు	72.10	9 నెలలు	I నుండి III
11.	పైదుకూరు —తాటిపర్లా రోడ్డు కి.మీ 65.20 నుండి 74.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	3450	2300	ఒంగోలు	72.10	9 నెలలు	I నుండి III
12.	పూండ్లపాలెం —వేములపాడు రోడ్డు కి.మీ. 77.00 నుండి 81.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	1650	1100	ఒంగోలు	72.10	9 నెలలు	I నుండి III
13.	పొదలి —సుండపరం రోడ్డు కి.మీ. 6.00 నుండి 10.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	1650	1100	ఒంగోలు	72.10	9 నెలలు	I నుండి III

టెండరు షెడ్యూలు కోరువారు టెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగు ఇంజనీరు (రహదారులు, భవనములు సర్కిలు నెల్లూరు వారికి 17—3—75తేది సాయంత్రం 5 గంటల లోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలయును. దరఖాస్తులతో టెండరు షెడ్యూలు ఖరీదు చొప్పున కాలమములో సూచించిన విధముగా ఆనగికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(రహదారులు భవనములు) నిజిజనువారి పేరుతో "882 పి.డబ్ల్యు III ఆదర్ రెమిటెన్సెస్" పద్దునకు ఏ నగర్నమైంటు (బెంకరీలోనైనా జమచేసిన చలానా జత చేసి పంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులు యందును వాపసు యివ్వబడదు.

పైన ఉదహరించిన ప్రకారము ప్రథమ ధరావతు సొమ్ము పనుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు భవనములు) డివిజనువారి పేరుతో 843 Civil Deposits—1 రెవిన్యూ డిపాజిట్సు"లకు చెల్లించిన చలానాలు సదరు టెండరులో జతపర్చవలయును. అటు ప్రథమ ధరావ



తగ్గింపు! తగ్గింపు! తగ్గింపు!

10 పైసల నుండి 25 పైసల వరకు

ముఖ్యమైనదేమనగా విజయవాడలో ప్రఖ్యాతిగాంచిన ప్రిన్స్ షోరూం వారి గొప్పతగ్గింపులవరలతో అమ్మకం ప్రారంభం!! జిప్సాక్ జాకెట్, నెటెడ్ షిఫాన్, ఫెబ్రిక్ యిడర్, కూలిఫుల్ టాయిల్స్, ఉఫ్ వాయిల్స్, గార్డన్, కైలక్స్, ఆర్గంజా కంబ్రిక్ కాటన్, మల్లెపూవ్, తోడ్డ్ ప్రింటెడ్ చీరలు, మాధవరంజనీ సీరలు, పాప్లిన్ ప్రింట్, రూబీ జాకెట్ మ్యాచింగులు, దుప్పట్లు మరియు, బిట్రాబ్రిక్ స్ట్రక్చరములు తక్కువ ధరకు అమ్మబడును!!

ప్రిన్స్ షోరూం 77801

బిసెంట్ రోడ్. విజయవాడ.2.

భాగ్యలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ వారి తొలి తెలుగు సాంఘిక చిత్రం

వీడని ప్రేమ

ఖమ్మంలో స్థాపించబడిన మై భాగ్యలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ సంస్థవారు తమ చిత్రంలో అంతా కొత్త నటీనటులను పరిచయం చేస్తున్నారు. ఏప్రిల్ 25 తేదీన షూటింగ్ ప్రారంభించడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో ఇంత వరకూ ఎన్నికైన నటీనటులు.

జి. కోటేశ్వరరావు, దినేష్‌కుమార్, బి. మధు, అల్లూరి రామభద్రరాజు, రామ్మోహనరావు, వై. వైడిసెట్టి, పి. రంగయ్యసంతులు, ఎస్. ఆర్. ఎస్. చారి, వి. మోహనరావు రామలింగమూర్తి, కె. రవికాంత్, ఎస్. అబ్దుల్ఖాదర్, ఎస్. ఒంనారాయణ, కె. చెంచి రెడ్డి, తంగెళ్ల వెంకటేశ్వరరావు, రజని, మాలతి, గీత.

నిర్మాత: A. S. చారి ★ కథ, దర్శకత్వం: V. K. కుమార్

ప్రొడక్షన్ ఇన్ చార్జి: తంగెళ్ల మూడి వెంకటేశ్వర్లు

వస్తోంది! వస్తోంది!

"తెలుగు స్క్రీన్"

(సచిత్ర సినీ, సాంస్కృతిక మాస పత్రిక)

*

నిత్య నూతన నటుడు, అందాల రాముడు

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి ముఖ చిత్రంతో

తెలుగు జాతి సగర్వంగా ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకుంటున్న శుభ సమయాన, తెలుగునాట చిత్ర పరిశ్రమాభివృద్ధి కాంక్షిస్తూ, వినూత్న బాణీలో, వివిధ శీర్షికలతో, యువతరం సారథ్యంతో, ఉగాది కానుకగా వెలువడుతోంది.

*

వివరాలకు:- కె. యస్. రావు, తెలుగు స్క్రీన్,
1-8-147, చిక్కడపల్లి,
హైదరాబాదు 500020 (ఆంధ్ర)



Are you an
UNEMPLOYED
AGRICULTURAL
Graduate

- Residing in Andhra Pradesh
- Below 30 years of age
- Belonging to an Agricultural family and interested in self-employment?

Please apply with bio-data within 10 days to :

Marketing Services Manager
Shaw Wallace & Co. Ltd
7. Linghi Chetty Street
Post Box No. 14
Madras 600 001.

We assist unemployed agricultural graduates to start Agro-Service Centres in villages.

SHAW WALLACE SELF EMPLOYMENT SCHEME

SWCM-17-74

తల నొప్పా?

2 ఆస్ప్రో తీసుకోండి

మైగ్రేన్ ఆస్ప్రో నొప్పిని అతిశీఘ్రంగా తగ్గించును

ASPRO Nicholas

A.G.64.TL

సెక్సు హాస్పటల్

మరభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా. A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
గవర్నరుపేట-మ్యూజియం రోడ్-విజయవాడ.2 (A.P)

రికార్డు కలెక్షన్లు సృష్టిస్తోంది!

అన్నివర్గాలవారు చూసి ఆనందిస్తున్న అత్యుత్తమ సాహసిక సంఘటనలగల చిత్రం!

నేటి ఆలిండియా టాప్ స్టార్ ధర్మేంద్ర ప్రత్యేక నటనను చూడండి!

సాదా

నేడు 4 ఆటలు!

విజయవాడ శేష్ మహల్ (4)
వైజాగ్ గీత్ (4)
కర్నూలు నవరంగ్
కడప లక్ష్మీరంగ

అత్యధికవరకు అంతు లేక్కల్ల సస్పెన్సు గల చిత్రం!

సాదా

సుదేష్ ఇస్పెషల్ లక్ష్మీకాంత్ ప్యారేలాల్

అమ్మాయిల్ అబ్బాయిల్ తప్పక చూడవలసిన చిత్రం

DEVI

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రాజెక్టు నివేదిక తయారీ ఈనెలలోనే ప్రారంభం: శ్రీ యాదవ్ ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 8: విశాఖపట్నం సమీప ఉక్కుకర్మాగారం నిర్మాణానికి సంబంధించి సమగ్ర నివేదిక ప్రాజెక్టు నివేదిక తయారీని ఈ నెలలోనే ప్రారంభించాలని భారత ఉక్కు, వ్యవహారాల సంస్థ నిర్ణయించింది. ఈ నివేదికను తయారు జేయడానికి 18 నుంచి 24 మాసాలవరకు పడుతుంది. ప్రాజెక్టు నివేదిక అందిన తర్వాత ప్రభుత్వం దానిని పరిశీలించి సవరణ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన పట్టపని పనులు ప్రారంభమవుతాయి.

కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నిన్న రాజ్యసభలో ఈ విషయాలు తెలియజేశారు.

ఒక సవివరణ తీర్మానంపై జరిగిన చర్చకు శ్రీ యాదవ్ సమాధానమిస్తూ 1973 మేలో విశాఖ ఉక్కు కర్మాగారం గురించి తయారు చేసిన సాధ్యా సాధ్యాల నివేదికలో సాలుకు 85 కోట్ల టన్నుల ఉక్కు ఉత్పత్తి స్థోమతు గల కర్మాగారం నిర్మాణానికి 850 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేశారని అయితే ఇప్పుడు అన్నివస్తువుల ధరలు పెరిగి పోయినందువల్ల ఈ మొత్తం సదమూడు లేదా పద్నాలుగువందల కోట్ల రూపాయలకు పెరగవచ్చునని అన్నారు.

వచ్చే ఏడాది బడ్జెట్‌లో విశాఖ కర్మాగారానికి 90 లక్షల రూపాయలను మాత్రమే కేటాయించడం గురించి శ్రీ యాదవ్ ప్రస్తావిస్తూ, వచ్చే ఏడాది ప్రాజెక్టు నివేదిక తయారు చేయడం, భూముల సేకరణను పూర్తి చేయడం మాత్రమే కార్యక్రమంలో వున్నదని దీనికి ఆ మొత్తం సరిపోతుందని చెప్పారు.

విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణంకోసం స్థలసేకరణ సమయంలో నిర్వాసితులం ఐన ఏడువేలమంది కుటుంబాలకు పునరావాసం కల్పించడానికి 50 లక్షల రూపాయలను మంజూరు చేసే విషయమై కేంద్ర ప్రభుత్వం సత్వరమే ఒక నిర్ణయం తీసుకోవాలని శ్రీ వి. బి. రాజు చేసిన విజ్ఞప్తి గురించి శ్రీ యాదవ్ ప్రస్తావించి, ఈ విషయమై త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయబడగలవని హామీ యిచ్చారు. ఉక్కు కర్మాగారం జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని త్వరలోనే విశాఖకు మారుస్తున్నట్టు ఆయన చెప్పారు.

సాలుకు 20 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసేందుకు 750 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమని పేర్కొంటూ 1972 ఫిబ్రవరిలో తమ శాఖకు ఒక నివేదిక అందినదని, ఈ ఉత్పత్తి స్థోమతువల్ల సాలుకు 45 కోట్ల రూపాయల నష్టం రాగలదనికూడా ఆ నివేదికలో తెలుపబడిందని ఆయన అన్నారు. 8.50 కోట్ల రూపాయల పెట్టుబడితో 32 లక్షల టన్నుల ఉక్కు తయారీ స్థోమతంతో కర్మాగారం నిర్మాణం గురించి మరో నివేదిక తయారయినదని, దీనివల్ల కూడా సాలుకు 25 కోట్ల రూపాయలమేరకు నష్టం రాగలదని భావించడం జరిగిందని ఆయన చెప్పారు.

విశాఖఉక్కు కర్మాగారం నిర్మాణాన్ని త్వరితగతిని జరిపించాలని, జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని విశాఖకుమార్చాలని కోరుతూ ప్రముఖ ఆంధ్రనాయకుడు శ్రీ లెన్నేటి విశ్వనాథం గారు నవంబర్‌లో ప్రధానమంత్రికి ఒకలేఖ వ్రాశారని శ్రీ యాదవ్ శ్రీ రాజారెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని త్వరలోనే విశాఖకు మార్చుతున్నట్టు శ్రీ విశ్వనాథానికి తాను సమాధానం వ్రాశానని ఆయన చెప్పారు.

శ్రీ బెజవాడ పాపిరెడ్డి మాట్లాడుతూ విశాఖఉక్కు కర్మాగారం పనికాన్ని త్వరితగతిని కేంద్రం అమలుజరచే విషయంలో అనుమానాలు వ్యక్తంచేస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ యిటీవల ఒక అనధికార తీర్మానాన్ని ఆమోదించినదని చెప్పారు.

ఈ కర్మాగారం నిర్మాణాన్ని కేంద్రం పూర్తిగా వదులుకోవడం జరగవచ్చునాగానిరవధికంగా వాయిదామాత్రం వేస్తుందన్న అనుమానం ఆంధ్రజనులో వున్నదని ఆయన చెప్పారు. బడ్జెట్‌లో జరిగిన కేటాయింపులను బట్టిచూస్తే విశాఖ కర్మాగారం నిర్మాణం పూర్తికావడానికి 150 సంవత్సరాలకు పైగా పట్టవచ్చునన్నిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి 1971 జనవరిలో ఆవిష్కరించిన ఉక్కుస్మారకం తుప్పుపట్టి పోతోందని ఆయన అన్నారు. విశాఖఉక్కు కర్మాగారానికి గోదావరి జలాలను సరఫరా చేయడానికి వెంటనే 14 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఆయన కోరారు.

సమగ్రమయిన ప్రాజెక్టు నివేదిక అందినతరువాతనే ఈ విషయమై పరిశీలన జరుగుతుందని శ్రీ యాదవ్ సమాధానమిచ్చారు.

కడెం ప్రాజెక్టు క్రింద 20 వేల ఎకరాలకు నీటి సరఫరా

హైదరాబాద్, మార్చి 8: కడెం ప్రాజెక్టు క్రింద 20 వేల ఎకరాలలోవున్న పంటను రక్షించడానికి ఎడుమకాలి ప్రాజెక్టునుంచి నీరు వదలడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ అంగీకరించారని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఆంధ్రపత్రికి ప్రతినిధికి చెప్పారు.

కడెం నదిలో తగినంత నీరు లేనందువల్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కొంత నీరువదలవలసిందిగా అర్థించింది.

భద్రాచలంలో పేపరు ఫ్యాక్టరీ

హైదరాబాదు, మార్చి 8: ఖమ్మంజిల్లా భద్రాచలంలో పేపరు ఫ్యాక్టరీనిర్మాణానికి గాను కలకత్తాకు చెందిన ఇండియా టుబాకో కంపెనీవారికి కేంద్రం ప్రాథమిక అనుమతిని మంజూరు చేసింది. దీనిలో సాలుకు లక్ష టన్నుల పల్ప్, పేపరు బోర్డు, వ్రాతకు ముద్రణకు పనికి వచ్చే కాగితం దీనిలో ఉత్పత్తి జరుగుతుంది. దీనిలో నాలుగు వేలమందికి పని దొరుకుతుంది.

—:o:—

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

హైదరాబాద్, మార్చి 8: ప్రపంచతెలుగు మహాసభల విద్యార్థి ఉప విభాగం కన్వీనర్ శ్రీ జలీల్‌పాషా విద్యార్థులకు జిల్లా స్థాయిలో వ్యాసరచన వక్తృత్వ పోటీలు ఉంటాయని తెలియజేస్తున్నారు.

జె. పి. కోర్కెల పత్రంపై రాజ్యసభలో చర్చకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 8: శ్రీ జయప్రకాశ్ నారాయన్ మొన్న రాజ్యసభ అధ్యక్షునికి సమర్పించిన "కోర్కెలపత్రం" గురించి దేశీయ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ హోమ్ మొహంతి నిన్న రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల సభ్యులు కేకలు వేశారు.

కోర్కెలపత్రంపై ప్రత్యేక చర్చ జరగాలని జనసంఘం నాయకుడు శ్రీ ఆద్వాని, తదితరులు కోరగా, సభాధ్యక్షులకు ఆయన గదిలో ఇవ్వబడిన వాటిని ప్రభుత్వం గుర్తించదని శ్రీ హోమ్ మొహంతి అన్నారు.

ప్రభుత్వం గుర్తించకపోవచ్చుగాని ప్రజలు గుర్తించారని శ్రీ ఆద్వాని కోపంగా ఎత్తిపొడిచారు. అధికారంవల్ల వచ్చిన దురహంకారంతో ఆయన అలా అంటున్నారని, ఈ రకంగా మాట్లాడే ప్రభుత్వం త్రోసివేయబడుతుందని శ్రీఆద్వాని అన్నారు.

అధికార దురహంకారం అన్న ప్రశ్నేలేదని శ్రీ హోమ్ మొహంతి వెంటనే అన్నారు. నిబంధనల ప్రకారం సభకు రానిదాన్ని సభ అధికారికంగా గుర్తించదని మాత్రమే తాము చెప్పామని ఆయన చెప్పారు.

వచ్చేవారం సభా కార్యక్రమాన్ని శ్రీ హోమ్ మొహంతి ప్రకటించిన అనంతరం, ఈ కోర్కెల ప్రణాళికపై చర్చ జరగాలని శ్రీయుతులు రాజీవ్, రాజ్ నారాయన్ (బి. ఎల్. డి.), సుబ్రహ్మణ్యస్వామి (జనసంఘం) కోరారు. శ్రీ జయప్రకాశ్ నారాయన్ నాయకత్వాన మొన్న పార్లమెంట్‌కు 15 నుంచి 20 లక్షల మంది పూరేగింపుగా వచ్చారని శ్రీ రాజ్, శ్రీ స్వామి అన్నారు. ప్రభుత్వం లక్ష్య శుద్ధిలో ఈ కోర్కెల పత్రాన్ని పరిశీలించాలని వారు కోరారు.

మొన్న సదర్ బజార్ ప్రాంతంలో పోలీసులు అత్యాచారాలు జరపారన్న ఆరోపణను శ్రీ హోమ్ మొహంతి తిరస్కరించారు. నిజానికి పోలీసులు అత్యంత నిగ్రహంతో వ్యవహరించారనిఆయన అన్నారు. నిన్నటి పూరేగింపుతో 80 వేల మందినుంచి లక్షమందివరకు పులంటారని మంత్రి చెప్పారు.

మొన్నటి పూరేగింపునకు ఎవరు డబ్బు పెట్టారో ప్రభుత్వం దర్యాప్తు చేయాలని శ్రీసుల్తాన్‌సింగ్ (కాం) కోరారు.

పాకిస్తాన్‌కు ఇరాన్ విమానాలు

ఇస్లామాబాద్, మార్చి 8: ఇరాన్ రాజున్న కొద్దిమాసాలలో పాకిస్తాన్‌కు సుమారు 60 ఎఫ్-5 విమానాలను ఉచితంగా చేయగలదని నిన్నటిరోజున విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

కాల్గేట్ శ్వాస యొక్క దుర్వాసనను ఆపుతుంది. కాల్గేట్ రోజంతా దంతక్షయాన్ని నివారిస్తుంది.

కాల్గేట్ యొక్క రెండవ దంత రక్షణ మీకు కొత్త ఆత్మ విశ్వాసాన్నిస్తుంది.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే శ్వాస దుర్వాసనను నివారిస్తుంది. కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్లు తోముకుంటే 85% వరకు నోటి దుర్వాసన, దంత క్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి, అందువలనే ఇది ప్రపంచంలో అధికముగా అమ్ముడుపోయే టూత్ పేస్ట్

పూర్తి దంత రక్షణకు, సైజులో రూపంలో తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్‌నే వాడండి. మీ కుటుంబంలోని ప్రతివారికి అనువైన విధంగా 16 రకాలలో లభిస్తున్నాయి

DCTB.G.I. TL

మీ కాఫీని తియ్యగా చేసుకోడానికి ఇదొక మార్గం
రికరి ఇన్‌స్టంట్‌ను కొనండి

10 చోవి మార్కు అగ్గిపెట్టెలు ఉచితం

NRCM-4-74 TEL

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. మాఘ బ. ద్వాదశి : 1975 వ సం. మార్చి 9 ఆదివారం ఆది: బ. ద్వాదశి : రా. 9.49, శ్రవణం : 24.00, వర్జ్యం: ఉ. 8.13 మొదలు 10.01 వరకు.

1975 వ సం. మార్చి 10 సోమవారం సోమ: బ. త్రయోదశి: రా. 12.21, శ్రవణం: ఉ. 6.41, వర్జ్యం : మ. 11.11 మొదలు 12.59 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. మాఘ బ. ద్వాదశి : ఆదివారం

ఆసియా పసిఫిక్ దేశాల సమిష్టి కృషి

—:o:—

ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలలో ఒకటైన ఆసియా పసిఫిక్ దేశాల ఆర్థిక సామాజిక మండలి న్యూఢిల్లీలో 10 రోజుల పాటు జరిగిన సమావేశాన్ని ముగింపు చేస్తూ, ఆమోదించిన ప్రకటన అవశ్యం ఆచరణలో పెట్టదగినది. కనిపిస్తోంది. ఆర్థికాభివృద్ధిని సాధించడానికి, సాంఘిక న్యాయాన్ని సమకూర్చుకోడానికి, స్వావలంబనను పెంపొందించుకోడానికి ప్రాంతీయ సహకారాన్ని సాధనగా వినియోగించుకోవాలని ఈ ప్రకటన పేర్కొంటున్నది; ఇటువంటి పరస్పర సహకారం ద్వారా సంపద ఆయా దేశాలలోనే గాక, దేశాల మధ్య కూడా సమ పద్ధతిలో పంపిణీ కాగల నూతన ఆర్థిక వ్యవస్థను సృష్టించాలని ఈ మండలి కోరుతున్నది.

ప్రపంచజనాభాలో సగానికి పైగా నివశిస్తున్న ఆసియా పసిఫిక్ దేశాలు సహజ సంపదల పుష్కలంగా ఉండి కూడా, ఇప్పటికీ అవి ఎంతో వెనుకబడి ఉన్నాయంటే, ఏ దేశానికి ఆ దేశం స్వశక్తిపైనే ఆధారపడి సాగిస్తున్న అభివృద్ధి కృషి విందునా పరిపోకపోవడమే కారణం పరిమితమైన ఆర్థిక వనరులు, సాంకేతిక పరిజ్ఞాన లోపం పెద్ద అవరోధాలుగా ఉన్నాయి సంపన్నమైన దేశాలు ఈ అభివృద్ధి కృషిలో కొంత తోడ్పడుతున్నా, ఆ తోడ్పాటు ఎక్కువగా బుణ సహాయంగానో లేక తమ వ్యాపారాభివృద్ధికి ఉపకరించే సరకుల సరఫరా రూపంలోనో ఉండటం, దానికి కొన్ని రాజకీయ షరతులు జోడించడం వల్ల, ఆ సహాయం పెద్దగా ఉపయోగపడక పోగా కొన్ని సందర్భాలలో పతిబంధకంగా కూడా తయారవుతున్నది. ఫలితం అభివృద్ధి అన్నది ఎక్కడ వేసిన గొంగళి అక్కడ వదుగా ఉంటూ కోటానుకోట్ల ప్రజలకు తిండి కూడా కరవయ్యే పరిస్థితి ఏర్పడింది. విద్య ఆరోగ్యం గృహవసతి మొదలైన వాటి సంగతి చెప్పనే అక్కరలేదు.

ఆసియా పసిఫిక్ దేశాలు, ఈ పరిస్థితిని అధిగమించి అభివృద్ధిని సాధించగలగాలంటే, ఇప్పుడీ మండలి సూచించినట్లు, ఈ దేశాల మధ్య పరస్పర సహకారం ఎంతైనా అవసరం. ఇవి అన్నీ వెనుకబడిన దేశాలే కావచ్చు కాని వీటిల్లో కూడా తర తమ భేదాలు లేకపోలేదు. కొన్ని మరీ వెనుకబడి ఉంటే, మరికొన్ని కొంత పురోభివృద్ధి సాధించగలిగాయి. ఉదాహరణకు భారతదేశం అన్ని రంగాలలో మిగతా వాటికన్నా ఎంతో ముందంజ వేసింది. పారిశ్రామిక యంత్ర సామాగ్రినే కాక, సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా సరఫరా చేయగల స్థితిలో ఉంది. అలాగే కొన్నిదేశాలు అధికాహారోత్పత్తికి కృషిచేస్తుంటే, మరికొన్ని మానవ సంపదను పెంపొందించడానికి ప్రయత్నిస్తున్నాయి ఇప్పుడీ దేశాలన్నీ పరస్పరం సహకరించగలిగితే, అనుకున్నదానికన్నా త్వరగా అభివృద్ధి సాధించవచ్చు; ఆర్థిక వనరుల కొరత, సాంకేతిక పరిజ్ఞాన లోపం అడ్డురావలసిన పనిలేదు. అయితే భిన్న రాజకీయ వ్యవస్థలు గల దేశాలైనప్పటికీ, అర్థికాభివృద్ధి కృషిలో సహకారానికి రాజకీయ అభిమాన దురభిమానాలు అడ్డు రాకుండా ఉండాలి. ప్రధానమంత్రి అన్నట్లు అభివృద్ధికి తోడ్పడగల వనరు, సాంకేతిక పరిజ్ఞానం ఈ వర్ధమాన దేశాలలో ఎక్కడ లభించినా, మిగతా దేశాలు తమ తమ అవసరాలను స్థానిక పరిస్థితులనుబట్టి వినియోగించుకోడానికి సిద్ధంగా ఉండాలి.

ఈ దేశాల ఇలా పరస్పరం సహకరించి అభివృద్ధికి సమిష్టి యత్నం చేయగలిగినవాడు, సంపన్న దేశాలు కూడా ముందుకు వచ్చి ఇప్పటికన్నా ఎక్కువ తోడ్పడవచ్చు అప్పుడు ఏదేశానికి ఆదేశం అభివృద్ధి చెందడమేగాక, మొత్తం పొంత మంతా అభివృద్ధి చెందగల అవకాశం ఉంటుంది.



భగవద్గీత యామిళాల పద్మనాభస్వామి

17 వ సర్గ

తే తథోక్తా భగవతా
తత్పత్నీ శ్రేష్ఠ శాసనం
జనయామాసురేవంతే
పుత్రాన్వానర రూపిణః 8
బ్రహ్మశాసనాన్నుసరించి ఆయా
దేవతలువారు వానర రూపంతో కొడు
కు సృష్టించారు
ఋషయశ్చమహా త్మాన
సిద్ధా విద్యాధరోరగా
చారణాశ్చసుతాన్ ఏరాన్
సర్వజుర్వనచారిణ 9
ఆలాగే మహర్షులూ, సిద్ధులూ, విద్యా
ధరులూ, ఉరగులూ, చారణులూ తమ
కో వానరులనులను సృష్టించారు
వాసవేంద్రం సుహోత్రాభ
మింద్రో వాలినమాత్మజం
సుగ్రీవం జనయామాస
తపనస్తనయం వరః 10
ఇంద్రుడు ఆత్మసద్భుతుడైన కొడు
కు సృష్టించాడు. వానిపేరువాలి. వా
డీశ్వరుడుగా ఉండగలినవాడు. సూర్యుడు
తన ప్రభావముతో పుట్టించినవాని పేరు
సుగ్రీవుడు.

(మానవుడుగా భూమిపై అవతరించి విష్ణువుకు రాక్షసవధలో సహాయార్థం కొడుకులను పుట్టించండని బ్రహ్మదేవు తలనాజ్ఞాపించాడు. ఆ పక్షముతో ఇంద్రుడు పుట్టించిన వాలివల్ల ఏమి సహాయం జరిగిందనే ప్రశ్నవస్తుంది.

ముజ్జగందొర సృష్టించినవాడు అసదృశత్వంపన్నవుడు. కనుక వానరరాజు అవుతాడు. అంతకన్నా న్యూనబలుడు సుగ్రీవుడు. సుగ్రీవుని స్నేహంవల్ల వానరులందరూ సహకులుకావాలి. వాలితో స్నేహం కలిగితే యింతవానరస్తైన్యమే అక్కరలేదు. తానొక్కడే రావణవధచెయ్యగలడు. కనుకవాలి సుగ్రీవులకు వైరం రావాలి. వాలిమరణించాలి. అప్పుడు వానరులందరూ సుగ్రీవ వశవర్తులై సహాయులవుతారు. అంగదుని ద్వారా వాలి సహాయం కూడా లభించినట్టే భావించాలి. ఇది సమాధానం.)

(సశేషం)

—:o:—

చవాన్ అమెరికా పర్యటన వ్యర్థమని ప్రధాని అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 8 : విదేశాంగ మంత్రి శ్రీ చవాన్ అమెరికా పర్యటనవల్ల ఎలాంటి ప్రయోజనమూ పుండబోదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అభిప్రాయపడినారని, అందుచేతనే శ్రీ చవాన్ వాషింగ్టన్ పర్యటన రద్దయినదని విదేశీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ బిపిన్ పాల్ దాస్ నిన్న రాజ్యసభలో తెలిపారు.

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై అమెరికా నిర్ణయం గురించి రాజ్యసభలో వచ్చే వారంలో చర్చ జరుగుతుంది.

విశాఖకు సంచలనంకలిగించిన సినీ తారల రాక

ప్రసంద తెలుగు మహానటులకి నివాళులు సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వ అతిథులుగా తెలుగు సినీరంగం అగ్రనటులంతా రాష్ట్రంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ, ఇటీవల విశాఖపట్నం విచ్చేశారు. విశాఖ సినీ అభిమానులు అనునలంతో ఇంతమంది అగ్రనటులు — సుమారు 20, 25 — మంది ఒక్కసారి రావడం ఎప్పుడూ జరుగలేదు. సహజంగానే ఒకపెద్ద సంచలనం కలిగింది. "కెప్టెన్లు, కింపురుషులు దివినుండి భువికి" దిగివచ్చినట్లుగా అంతా హడావిడితోను అయారు. ఈ వచ్చినవారిలో కృష్ణ, నమ్మడి, చలం, నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబు, అల్లురామలింగయ్య, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, రావికొండలరావు, జమున, శారద, కాంచన విజయనిర్మల, వాణిశ్రీ, రమాప్రభ, రాధాకుమారి, మమత, మొదలైనవారున్నారు. ఇంతమంది సినీ తారలు ఒక్కమారు రావడంతో ఎలా ప్రత్యేకతవుందో, ఇక్కడ ఏర్పరచిన కొన్ని కార్యక్రమాలలో కూడా అటువంటి ప్రత్యేకతలే ఏర్పడ్డాయి.

అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకొని విశాఖపట్నంలోని కొన్ని మహిళా సమాజాల వారంతా గవర్నర్ భవనంలో ఒక మహిళా సమావేశం జరిపి, దానికి సినీనటీమణులందరిని ఆహ్వానించారు. ఈ సమావేశానికి ఒక ప్రత్యేకత వున్నట్టు ప్రముఖనటి శ్రీమతి జమున కూడా అంగీకరిస్తూ, మహిళలను ఉద్దేశించి ఇలా అన్నారు : "మేము

(ఆంధ్రపత్రిక విలేఖరి)

నిర్మించిన చిత్రాల గురించి తెలుగు మహిళలు ఏమిటనుకుంటున్నారో తెలుసుకుందామని మాకు ఎంతో కుతూహలంగా వుంటుంది. దాని మేరకుఇందులకు అవకాశంవుంటుంది. మా సర్కస్‌టులు వస్తూవుండేవారి ప్రజలలో కోలాహలంగా జరుగుతుంది. సౌందరీమణులంతో మాటలాడడానికే అవకాశం చిక్కదు. నెటి ఈ మహిళా సమావేశం మాకు ఎంతో ప్రయోజనకరంగా వుంది" అన్నారు. ఈ సమావేశం ఎంతో ఇష్టాగోష్టిగా జరిగింది. ప్రధాన అతిథిగా విద్యామంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణారావు హాజరైనారు. విజయనిర్మల ఈ మహిళల సమావేశానికి హాజరయారు. జమున, కాంచన, శారద, వాణిశ్రీ, రమాప్రభ, రాధాకుమారి, మమతా, మొదలగువారు కూడా విచ్చేశారు.

శ్రీమతి జమున తమ ప్రసంగంలో "సినీతారల దుస్తుల గురించి జనసామాన్యంలో దురభిప్రాయాలు వున్నాయని విమర్శిస్తున్నారా అన్నారు. "సినీతారలాగా ఏమిటమ్మా ఆ వేషం ?" అని చాలామంది అంటూ వుంటారు. నిజానికి సినీతారలంతా నిండుగాను, సాంప్రదాయ సిద్ధమయిన దుస్తులంలోనే ఎప్పుడూ నిజజీవితంలో వుంటూ వుంటారు. సిల్కుదొస్తులు, లుంగీలు స్లీవ్‌లెస్ జాకెట్లు విద్యావిద్యాలయం విద్యార్థినులలోనూ, ఇరుగుపొరుగు నిజజీవితంలో చూస్తున్నాము. సినిమా కథలలో అవసరం అయినప్పుడు వీరిని చూసేం నేర్చుకుంటున్నాం. దాని సమర్థిస్తూ చూపి ఎవరూ నేర్చుకోవడంలేదు." అని చిక్కగా అన్నారామె. శ్రీమతి జమున నిరసిరి ఈ సినిమాలు సభలో సినిమాల్లోనూ, బొమ్మలాటల్లోను, లుంగీలలోనూ వున్న కొందరు యువకులకు సూటిగానే తగిలింది.

మహిళా సంఘం కార్యకర్తలు ఒక రిక్షర్లు ఆంగ్లంలో ప్రసంగించడం కూడా శ్రీమతి జమున నిరసించారు. "తెలుగు సోదరీమణులంతా ఇక్కడ కలిశాం. చక్కటి తెలుగుమాట్లాడుకుంటే ఎంతో బాగుంటుంది" అని కూడా శ్రీమతి జమున అన్నారు. పట్టణంలోని వివిధ మహిళా సంస్థల తరపున శ్రీమతి రమాదేవి, శ్రీమతి లీలానాయుడు, శ్రీమతి సరస్వతుల కామేశ్వరి, కుమారి పి. జగన్మోహిని, కుమారి గుర్రజాడ సీతాలక్ష్మి, శ్రీమతి గురజాడ లలిత, శ్రీమతి అనసూయా వెంకట రత్నం మొదలగు అనేకమంది మహిళలు వివిధ విషయాలపై తమతమ భావాలు అగ్రనటులకి తెలియచేశారు.

విశాఖపట్నంలో ప్రముఖ మహిళా సంవత్సరం సందర్భంగా కొన్ని స్త్రీ జనాభ్యుదయ పథకాలు అమలుపరచవున్నామని, వాటికి సినీనటులు సహాయపడాలని కొందరు అర్థించగా తెలుగు సినీనటుల సంఘం ఉపాధ్యక్షురాలయిన శ్రీమతి జమున జవాబిస్తూ, ఇలాటి పథకాలకి తప్పక సహాయపడగలం అని, అయితే వ్యక్తిగతంగా కాకుండా, ఒక సంఘం తరఫున సహాయం పడగలం అని, దాన్ని గురించి తమ సంఘంతో చర్చించి చెబుతామని అన్నారు. "మా పథకాలకి కాంచనం (డబ్బు) కావాలి"ని సభలో ఒకరు అనగా, కుమారి కాంచనలేని "కాంచనాని వుండగా మీకు కాంచనానికి ఆలోచన ఎందుకండీ" అంటూ హాస్యధోరణిలో అడగానే, అంతా హర్షధ్వానాలు చేశారు. "మీ అమూల్యకాలాన్ని ఇంతసేపు ఇక్కడ గడిపినందుకు కృతజ్ఞులం" అని ఒక మహిళ అడగానే శ్రీమతి విజయనిర్మల చటుక్కున లేచి "ఇది ఎంతో అమూల్య సమావేశం అని మేం భావిస్తున్నాం, మాకు ఇంతమంది సోదరీమణులతో ఇంత ఇష్టాగోష్టిగా మాట్లాడే అవకాశం ఎప్పుడూ చిక్కదు" అన్నారు.

(ఆంధ్రపత్రిక విలేఖరి)

లేఖలు

ఇవ్వకపోతే....

అయ్యా! నేను భీమవరం డి. ఎన్. ఆర్. కళాశాలలో అధ్యాపక పదవి నుంచి 29.5.66 తేదీన పదవీ విరమణచేశాను. అనగా ఇప్పటికి షుమారు తొమ్మిదిసంవత్సరములైంది. ఇంతవరకు నాకు గవర్నమెంటువారు ఇవ్వవలసిన ప్రావిడెంటు ఫండు ఇవ్వలేదు. (అర్. సి. నెం. 23 జి/67). మాజీ విద్యామంత్రిగారికి, ఇప్పటి విద్యామంత్రి గారికి, ఇంకా యితర ఆఫీసర్లకు అర్జీలద్వారా విన్నవించడమైనది. ఇంతవరకు ఫలితము శూన్యము. ఇంకా ఎవరికి విన్నవించుకోవాలో తెలియకున్నది. గత రాత్రి హైదరాబాదు రేడియోలో 'మాట మంతి' కబుర్లలో ఎవరికి వారు లంచాలు ఇవ్వటం మానివేస్తే, లంచగొండితనం నిర్మూలన అవుతుందన్నారు. అవి నీతినిర్మూలన మాట ఏమైనా, లంచాలు ఇవ్వకపోతే జరిగే పని ఇదే. నా విషయం చూశారుగా! దాని విషయం పట్టించుకునే వారు లేరు.

—ఎం. ఎన్. ఆర్. ఆంజనేయులు, లెక్చరర్లు వీధి, భీమవరం—2.

కాకమ్మకథలే....

అయ్యా! 21.2.75 న లేఖల శీర్షికలో శనగవరపు వెంకటేశ్వర్లుగారి లేఖను చూచి ఈ లేఖనువ్రాయలేకుండపోయాను. వారు రాక్షసనామ సంవత్సరములో వివాహములు జరిగిన రాక్షసులు జన్మించెదరని ఆడపిల్లల తలిదండ్రులు భయపడుచున్నారని ధర్మసందేహము వెలిబుచ్చినారు. రాక్షసనామ సంవత్సరములో వివాహము ఇత్యాది శుభ కార్యములు ఏ శాస్త్రములోను నిషేధించబడ లేదు. రాబోవు రాక్షసనామ సంవత్సరములో వివాహముహార్తములు కలవు. కాకమ్మ కథలేకాని ఏ రాక్షసనామసంవత్సరములోను రాక్షసులు జన్మించినారని చరిత్రలో ఎక్కడా ఆధారములు లేవు. ఆనందనామ సంవత్సరములో మనము ఎంత ఆనందమును అనుభవించుచున్నామో రాక్షసనామ సంవత్సరములో రాక్షసులు జన్మించుట అంతే నిజము.

— మారేమళ్ల సుబ్బారావు, మెయిన్ బజారు, భద్రాచలం.

కేంద్ర బడ్జెట్ తీరుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 8 : కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పార్లమెంటుకు సమర్పించిన బడ్జెట్ దారిద్ర్యం తొలగింపునకు తోడ్పడేదిగాని, నిరుద్యోగ పరిస్థితిని పరిష్కరించేదిగాని కాదని, ఆర్థిక పరిస్థితిని గురించి గట్టిగా పట్టించుకునే బదులు తప్పనిసరి కర్మకాండగా ఈ బడ్జెట్ కనిపించిందని నిన్న ఇక్కడ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్న సభ్యులు పేర్కొన్నారు.

శ్రీయుతులు బి.ఆర్.శుక్లా, డి.పి. గోస్వామి వసంత్‌సాఠే, పి. వెంకటసుబ్బయ్య, కె.గోపాల్ శ్రీమతి మాయారే చర్చలో పాల్గొన్నారు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి భార్యఅయిన శ్రీమతి రే, సభ్యుల అభిప్రాయాలను మదింపు చేయడానికి పార్టీ ప్రయత్నించిన తీరుకు అభ్యంతరం తెలిపారు. బడ్జెట్‌ను తయారు చేసే ముందు ఆర్థికమంత్రి ఒక్కొక్కరాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకొనడానికి ప్రయత్నించాలని ఆమె కోరారు.

శ్రీ బి. ఆర్. శుక్లా మాట్లాడుతూ, భారీగా పన్నులు విధించనందుకు హర్షం వెలిబుచ్చారు. అయితే యిది ప్రజలకు ఉత్సాహం కలిగిందని, ఆయన అన్నారు. ధరల పెరుగుదల తాత్కాలికంగా అరికట్టబడినప్పటికీ, ఆర్థిక మాంద్యం ఏర్పడే సూచనలున్నాయని ఆయన పేర్కొన్నారు.

పట్టణాలలోను, గ్రామాలలోను నిరుద్యోగం పెరుగుతున్నాయని, దీనిని పరిష్కరించడానికి ఉద్దేశించబడిన బృహత్ కార్యక్రమాలు అంతగా పురోగమించడం లేదని, ఆయనఅన్నారు. ప్రభుత్వం ఒక చెప్పు బృహత్ కార్యక్రమాలను ప్రారంభించడం గురించి మాట్లాడుతూ మరొక చెప్పు పొదుపును గురించి మాట్లాడుతున్నదని ఆయన విమర్శించారు.

గోధుమసేకరణ ధర క్వింటాల్‌కు 125 రూపాయలుగా నిర్ణయించాలని శ్రీ శుక్లా, శ్రీ వసంత్‌సాఠే విజ్ఞప్తి చేశారు. పార్టీ కార్యక్రమాన్ని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ తయారు చేయాలని శ్రీ సాఠే సూచించారు.

దేశంలోవున్న మొత్తం 15 వేల కోట్ల రూపాయల గుప్తధనంలో వెయ్యికోట్ల రూపాయలుమాత్రమే యిటీవల దొంగవాటు రవాణాకు వ్యతిరేకంగా తీసుకున్న చర్యలవల్ల బయల్పడిందని ఆయన అన్నారు. ఈ గుప్తధనంలో మూడువేలకోట్ల రూపాయలు కరెన్సీ రూపంలో చెలామణి అవుతున్నందున ద్రవ్యోల్బణం ఒత్తిడులకు అది దోహదం చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్తి రైతులు ఆధిపత్తి సాధించినందుకు తక్కువధర నిర్ణయించి వారిని శిక్షించడం జరిగిందని శ్రీ సాఠే నిమర్శించారు.

శ్రీ పి. వెంకటసుబయ్య మాట్లాడుతూ నాగార్జునసాగర్‌తో సహా వివిధ నదీలోయ ప్రాజెక్టులకు కేంద్రం పెట్టుబడి పెడితేనే ఆహారధాన్యాల దిగుమతులను ఆపడం సాధ్యమవుతుందన్నారు. బియ్యం సేకరణధర, గోధుమ సేకరణ ధరతో సమానంగా వుండాలని ఆయన కోరారు.

గ్రంథసమీక్ష

వెలుగులోనికి....

కవితా సంపుటి. రచన: శ్రీ సూతంపాటి గంగాధరం. డెమ్మి 91 పేజీలు. వెల 5 రూ. ప్రకాశకులు— ఎస్వీ పబ్లికేషన్స్, 14. పాత్ ఉస్మాన్‌రోడ్, మద్రాసు—17. ప్రతులకు: (1) నవోదయ పబ్లిషర్స్, ఏలూరురోడ్, విజయవాడ—2 (2) ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్—3.

రచయిత శ్రీ సూతంపాటి గంగాధరం గారు అభ్యుదయ కవి. ఆధునిక కవికి ఉండవలసిన ఉత్తమ లక్షణాలు ఆయనలో ఉన్నవి. ఆయన ఇదివరకు ఆ యా పత్రికలలో ప్రకటించిన 34 కవితలు ఈ సంపుటంగా వెలుగులోకి వచ్చాయి. 'వెలుగులోనికి' అనే 33వ కవితయొక్క పేరే యీ పుస్తకానికి పెట్టబడింది. వెలుగులోకి ఎటువంటివాడు రాగలడో, ఎవడు రాలేడో వివరిస్తూ రచయిత

'వెలువిక్కినవుడు వీరుడ్నని పోజుపెట్టేవాడూ
వెనకబడినవుడు వేదాంతం వల్లించేవాడూ
ప్రగతి ప్రయాణానికి పనికిరాడు.
చీకటినుంచి కూడా చిరునవ్వులు వెలిగించేవాడూ చిక్కుల్లో ఉన్నా చిక్కులు విప్పే నేర్పు కోల్పోని వాడూ కాంతిలోకాన్ని చేరుకుంటాడు'.

అని అసలు విషయాన్ని చాలా చక్కగా చెప్పారు.

'జాతి మనస్తత్వం' అనే కవితలో
'నా జాతి చూపు బైర్లు కమ్మింది
నా తరం మతి స్థిమితం తప్పింది
ఎర్రని వెలుతురనే భ్రాంతితో
ఎంత కటిక చీకటిని ఆహ్వానిస్తోంది!
సహజశక్తి సంపదనే భ్రమతో
అరణ్యమృగాలకు స్వాగతం పలుకుతోంది.
బొండు మల్లెలని నమ్మి బ్రతుకంతా
గండశిలలు పేర్చుకొంటోంది'
అని జాతి దయనీయ స్థితి వర్ణించబడింది.

దీనికి 'హవణింపు'ను చేర్చిన ప్రఖ్యాత నవ కవి, సాహిత్యతత్త్వవేత్త శ్రీ ఆరుద్ర తమ సహజ మధుర ధోరణిలో కవి,మనీషి, కవిత్వాలను గురించి అందరూ గ్రహించవలసిన అనేక విషయాలను తెలియజేశారు.

'చీకటి నుంచి వెలుగులోనికి నడిపించమంటాడు మనిషి. నడిపించేవాడు మనీషి. ఆ నడకే అభ్యుదయం. అభ్యుదయ సాధనకు సాహిత్యం ఎంతగానో తోడ్పడుతుంది . . . నిజంగా ఏ రాజకీయ పక్షానికీ ఆధీనం కానప్పుడే రంగు కళ్లద్దాలతో కాక, నగ్న నేత్రాలతో వాస్తవాన్ని కవి వీక్షించగలడు'— మున్నగు నవి శ్రీ ఆరుద్ర పసిడి పల్కులు. వీటిని కాదనేవారు ఉండరనుకుంటాను.

ఇందులో ప్రతి కవితకూ మొదట అందలి భావాన్ని సూచించే రేఖా చిత్రాలున్నూ చేర్చబడినవి. శ్రీ బాపు చిత్రించిన ముఖచిత్రం ఎంతో హృద్యంగా ఉన్నది.

ఈ కవి యిదివరలో 'చీకటి నుంచి' అనే కవితా సంకలనాన్ని ప్రచురించారు. ఇప్పుడు 'వెలుగులోనికి' వెలువరించడం ఎంతో సముచితంగా ఉన్నది.

నవ్య కవితల్లో ఇది ఉత్తమ శ్రేణిలో చోటు చేసుకోగలదని నా విశ్వాసం.

"ఆంగీరస"

వారఫలాలు

ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు.

★ కర్కాటకం: (పున 4 పా, పుష్య,. ఆశ్లే)

మీ ఆలోచనలు ఫలిస్తాయి. పాటివారితో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. చికాకులకు గురికాగలరు. వారం ఆఖరులో రావలసిన డబ్బు అందుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ సింహం: (మఖ,పుబ్బ,ఉత్తర 1పా.)

రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు.

★కన్య:(ఉత్తర2,3,4పా.హస్త,చి.1,2పా.)

వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పాటివారితో మాట పట్టింపులు తగవు. దైవకార్యాలు నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు.

★తుల:(చి3,4పా,స్వాతి,విశా1,2,3,పా.)

ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహస వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు అనుకోని మార్పులు రాగలవు.

★ వృశ్చికం: (విశాఖ 4పా, అనూ, జ్యే)

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది.

★ ధనుస్సు: (మూల,పూ.షా, ఉ.షా, 1పా)

ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. వృత్తిలో పాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది.

★మకరం: (ఉ.షా2,3,4పా,శ్రవ,ధని1,2పా.)

వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావసిన డబ్బు అందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి.

★కుంభం: (ధని 3, 4, పా. శత, పూ.భా 1,2,3 పా:)

ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాలలో పాల్గొంటారు. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

★మీనం: (పూ.భా 4పా, ఉ.భా, రేవతి)

ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు బాగుంటాయి.

— మహేష్

9-3-75 ఆదివారం మొ॥ 15-3-75 శనివారంవరకు

★ మేషం: (అశ్వి,భర,కృ 1 పా.)

ప్రయోజనం గల వ్యక్తులను కల్సుకొంటారు. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో వ్యతిరేకమైన సమాచారం అందుతుంది. అధిక వ్యయం జరుగుతుంది.

★ వృషభం: (కృ 2, 3, 4 పా. రోహి, మృగ 1, 2, పా.)

వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

★ మిథునం: (మృగ3, 4 పా. ఆర్ద్ర, పున 1, 2, 3.పా.)

ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో నూతనావకాశాలు లభిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు.

★ కర్కాటకం: (పున 4 పా, పుష్య,. ఆశ్లే)

మీ ఆలోచనలు ఫలిస్తాయి. పాటివారితో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. చికాకులకు గురికాగలరు. వారం ఆఖరులో రావలసిన డబ్బు అందుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ సింహం: (మఖ,పుబ్బ,ఉత్తర 1పా.)

రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. వారం ఆఖరులో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు.

★కన్య:(ఉత్తర2,3,4పా.హస్త,చి.1,2పా.)

వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పాటివారితో మాట పట్టింపులు తగవు. దైవకార్యాలు నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు.

★తుల:(చి3,4పా,స్వాతి,విశా1,2,3,పా.)

ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహస వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు అనుకోని మార్పులు రాగలవు.

★ వృశ్చికం: (విశాఖ 4పా, అనూ, జ్యే)

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది.

★ ధనుస్సు: (మూల,పూ.షా, ఉ.షా, 1పా)

ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. వృత్తిలో పాటివారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది.

★మకరం: (ఉ.షా2,3,4పా,శ్రవ,ధని1,2పా.)

వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావసిన డబ్బు అందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి.

★కుంభం: (ధని 3, 4, పా. శత, పూ.భా 1,2

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్తప్రయోగం, అంగం విన్నదై అవసరకాలమందు అసంతృప్తి, ఉక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు పోగొట్టుద్వారా బాధావైద్యం చేయబడును. వరిబీజం(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా. ఉండి.

డా: దేవర, పోస్ట్:551, మార్కాపురగుడివడ్డ, తెనాలి ప్రాంచి:9—డి. రిపబ్లిక్ స్ట్రీట్, మద్రాస్—17.

వైద్యము

మందులు, ఇంజక్షన్లు ఆపరేషన్లు లేకుండా అన్ని రోగములు ప్రకృతి వైద్యముచే కుదర్చబడును. సంప్రదించ ఇష్టపడును. వివరములకు :

డా. వి. రవివర్మ B.Sc., D.N.C

శ్రీ రామకృష్ణ, ప్రకృతి ఆశ్రమము, భీమవరం, ప.గో. జిల్లా.

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్ మాయిల్ మందు"

నల్లరంగు, మొర్రరంగు, పొడలు, దద్దులు, గజ్జి మరియు చెడ్డనీరు వ్యాపించినందున కీర్తిని పొందిన ఋణములు

దీర్ఘకాల చర్మ రోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు

సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్‌మాయిల్ P.O. N.A.dt)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు : ప్రాజెక్టు విభాగము

నాగార్జున సాగర్ ప్రాజెక్టు – కుడి కాలువల సర్కిల్, కారంపూడి

టెండరు నోటీసు నెం. 11-3/1974 75 తేదీలు

పొడిగింపు

1. టెండరు నోటీసు నెంబరు 3/74—75 నందు ప్రచురింపబడిన పనులకు (అయిటమ్సు 2,మరియు 3) టెండర్లు తీసుకొను తేదీసాయంత్రము 4గంటలు14—3—75 నుండి సాయంత్రము 4గంటలు 31—3—1975వరకు పొడిగింపబడినది. టెండరులు అదే రోజున సాయంత్రము 4.30 గంటలకు తెరువబడును.
2. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు 15—3—75 వరకు తీసుకొనబడును.
3. టెండరు ఫారములు తి.20-3-1975 నుండి తి.26-3-1975 వరకు ఇవ్వబడును.
4. పై సవరించిన టెండరు నోటీసు నెంబరులో ప్రచురించబడిన 1 వ అయిటమును పనికి టెండరులు తీసుకొనబడవు. ఈ పనికి సంబంధించిన ప్రకటనను రద్దు పరచినట్లుగా భావించవలెను.
5. పై టెండరు నోటీసు నెంబరులోని ఇతర నిబంధనలందు మార్పు లేదు.

డి. శ్రీనివాసులు,
సూపరింటెండింగ్ యింజనీర్
నాగార్జునసాగర్ కుడికాలువ సర్కిల్, కారంపూడి.

కారంపూడి
తి 28.2.1975

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముయొక్క దేశీయ వైద్య మరియు హోమియోపాతిశాఖ యందలి ఈ దిగువ పేర్కొనబడిన ఆసుపత్రులకు, ఆహార మరియు ఇతర వస్తువులు అనగా రొట్టె, మాంసము, కాయగూరలు, పండ్లు, వంటచెరకు, మొ. టెండరు ఫారములలో పేర్కొనబడిన విధముగా 1975 ఏప్రిల్ 1 నుండి లేక తర్వాత ప్రకటించబడు తేది నుండి 31—3—1976 వరకు సరఫరా చేయుటకు సీలువేయబడిన టెండర్లు రెండు నకళ్ళు ఈ దిగువ నుదహరించిన విధముగా తేది20—3—75 సాయంత్రం 3 గంటల వరకు స్వీకరించబడును అటుల స్వీకరింపబడిన టెండర్లు, అదే రోజున 3—30 గంటలకు అనుమతి పొందిన అధికారులు టెండరు దారుల, లేదా వారిచే నియమితులైన వారి సమక్షమున తెరువబడును.

ఆసుపత్రుల పేర్లు	టెండర్లు స్వీకరించుటకు మరియు తెరుచుటకు అనుమతిపొందిన అధికారి.
I (ఎ) నిజామియా జనరల్ ఆసుపత్రి, చార్మినార్, హైదరాబాద్	అకౌంట్సు ఆఫీసర్, దేశీయవైద్య మరియు హోమియోపతిశాఖ, చిరాగల్లి సదనము, హైదరాబాద్—500001
(బి) ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి, చార్మినార్, హైదరాబాద్	
(సి) ప్రభుత్వ ఆయుర్వేద పరిశోధనాశాఖ, హైదరాబాద్, హైదరాబాద్	
(డి) ప్రభుత్వ హోమియో ఆసుపత్రి మోతీగల్లి, హైదరాబాద్	
(ఇ) ప్రభుత్వ హోమియో ఆసుపత్రి మలక్‌పేట, హైదరాబాద్	
II. ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి, వరంగల్	గెజిటెడ్ వైద్యులు, ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి, వరంగల్.
III ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి, విజయవాడ.	ఇన్‌చార్జి వైద్య అధికారి, ప్రభుత్వ ఆయుర్వేదఆసుపత్రి, విజయవాడ.
IV. డాక్టరుగురురాజ ప్రభుత్వ హోమియో ఆసుపత్రి, గుడివాడ	మెడికల్ ఆఫీసర్, డా: గురురాజ ప్రభుత్వహోమియోఆసుపత్రి, గుడివాడ.

ప్రతి గ్రూపునకు విడివిడిగా నియమ నిబంధనలతో సహా టెండరు ఫారములు రెండు నకళ్ళు మరియు పై సంస్థలకు రాబడిన ఆహార అదివర వస్తువుల ఉత్పత్తిదారుల అనర్హతలు, నగర ఆసుపత్రులైనచో, ఆబిడ్స్‌రోడ్డులోని చిరాగల్లి సంగారెడ్డి దేశీయ వైద్య మరియు హోమియోశాఖ డైరెక్టరు కార్యాలయమునందు, జిల్లా ఆసుపత్రులైనచో వాటి ఆఫీసర్ ఇన్‌చార్జి గార్లనుండి 1—3—75 నుండి 19—3—75 వరకు ఉన్ని పనిచేయు దినమునందు దరఖాస్తుచేసి పొందవచ్చును. ప్రతిగ్రూపునందలి టెండరు ఫారమునకు అట్టి ధరఖాస్తుతోపాటు రు. 5/— (ఐదు రూపాయలు) స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క ఏ శాఖలోనైనాగాని, ప్రభుత్వ ట్రెజరీలో గాని "0 80 Medical B. other System of Medicine (a) Ayurvedic/ (b) Homeopathy/ (c) Unani (iii other receipts' అనెడి పద్దు క్రింద తగు విధముగా జమకట్టి, 0—15 పైసలకు, మరియొక చలాను టెండరు ఫారముల అమ్మకము పై విధింపబడుచున్న క్రింద "0.40 Sales tax (b) Receipts under the State Sales tax (iv) other Receipts" అనెడి పద్దులో చెల్లించి, పొందబడిన చలాను రసీదులు జతపరుపబడియుండవలెను. టెండరు ఫారము వేరుగా గాని, అమ్మకపుపన్ను క్రింద గాని పైకము, చెక్కులు, పోస్టల్ ఆర్డరు, డిమాండు డ్రాఫ్టులు ఎటువంటి పరిస్థితులలోను అంగీకరింపబడవు.

టెండర్లన్నీ వ్యక్తిగతముగా, పైన తెలియజేసినబడిన విధముగా దాఖలు చేసి, ఆ కార్యాలయమునుండి రసీదు పొందవలెను. లేదనో తిరుగుటపాటు జతపరుపబడిన రిజిస్టర్డు పోస్టుద్వారా నిర్ణీత తేది అనగా 20—3—75 సాయంత్రం 3—00 గంటలలోగా చేరునట్లు పంపవలెను.

టెండర్ల విషయమున తుది నిర్ణయము ఒరిగి ఆలస్యం టెండరు దారులకు సర్వ మానమునంపబడిన పిదప ధరల నిర్ణయింప బడిన ఒక వారములోగా నిర్ణీత నమూనాలన్నియు యథావిధిగా పూర్తిచేసి ఒప్పందములను ఆచరణలో పెట్టుటకు టెండరు దారులు సంసిద్ధులై వుండవలెను.

ప్రతి టెండరుకు తహసీల్దారుకు తక్కువగాని హోదాగల ఆ ప్రాంతపు రెవిన్యూ అధికారి నుండి తి 1—10—74 న గాని, ఆ తర్వాతగాని నిర్ణీత ఫారములపై పొందబడిన సార్టిఫికెట్లు గాని, లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గెజిటెడ్ అధికారిచే ధృవీకరింపబడిన దాని నకలుగాని జతపర్చవలెను.

1974—75 సంవత్సరానికి జారీ చేయబడిన రాబడి పన్ను అమ్మకపుపన్ను క్లియరెన్సు సర్టిఫికేట్లను కూడా టెండర్లతోపాటు దాఖలు చేయవలసి యుండును.

బి. యల్. నర్సింహులు,
డైరెక్టర్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

ఎన్నికల సంఘం స్వరూపం మార్చాలని బిల్లు : లోక్‌సభ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 8 : ఎన్నికల సంఘాన్ని బహుసభ్య సంఘంగా మార్చాలని సూచించే ఒక ఆనధికార బిల్లును లోక్‌సభ నిన్న 53—16 వోట్ల తేడాతో తిరస్కరించింది.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ ఆర్. పి. ఉలగనంది ప్రతిపాదించిన ఈ బిల్లుపై జరిగిన చర్చలో న్యాయశాఖ సహాయ మంత్రి డా. నవోబీనమహిషి జోక్యం కల్పించుకుంటూ ఏకసభ్య సంఘం సమర్థవంతంగాను, సంతృప్తికరంగాను పనిచేస్తున్నదనీ, బిల్లులో సూచించబడిన మార్పులేవీ చేయవలసిన అవసరం లేదనీ అన్నారు. అంతకాక అవసరమైతే ఎన్నికల సంఘానికి అదనపు సభ్యులను చేర్చడానికి రాజ్యాంగంలో ఇప్పటికే తగు ఏర్పాట్లు కలవని కూడా చెప్పారు.

మరొక విమర్శకు డా. మహిషి ప్రత్యుత్తరమిస్తూ, వాతావరణం స్థిమితంగా వున్నంతకాలం ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షంతో చర్చలు జరుపడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటుందని తెలిపారు.

శ్రీ ఉలగనంది బిల్లును ప్రతిపాదిస్తూ, పార్లమెంటుకు, శాసనసభలకు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు వోటర్ల జాబితాలు తయారు చేయించడం, పర్యవేక్షణ నిర్వహించడం వంటి బృహత్తర కర్తవ్యాన్ని ఎన్నికల సంఘ కమిషనర్ ఒక్కరే నిర్వహించడం కష్టసాధ్యమైన విషయమన్నారు.

శ్రీ ఎం. కె. నాయకుడు (శ్రీ ఇరాసెజిలున్ మాట్లాడుతూ హైకోర్టులకు, సుప్రీంకోర్టుకు అనేకమంది న్యాయమూర్తులను నియమిస్తున్నట్లుగానే ఎన్నికల సంఘానికి కూడా బహుమంది సభ్యులను నియమించడం హర్షణీయమన్నారు.

ఈ వాదాన్ని కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. ఎల్. తుక్కా సమర్థిస్తూ, ఎన్నికల సంఘం ప్రధానంగా కార్యనిర్వహణ వ్యవస్థలనీ, న్యాయస్థానాలు వివిధ శాసనాలను వ్యాఖ్యానించే వ్యవస్థలనీ, అందువల్ల ఈ రెండింటికీ తేడా ఉన్నదనీ చెప్పారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రసంగిస్తూ, ఎన్నికల కమిషనర్ నిష్పక్షపాతం అనుమానించవలసిన ఆవశ్యకత ఇంతవరకు ఎన్నడూ రాలేదని అన్నారు. 1967 ఎన్నికలలో అధికార పక్షం పెక్కు రాష్ట్రాలలో మెజారిటీలను కోల్పోలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్ ప్రభుత్వానికి "కాలు"గా తయారయ్యారని సూచించడం అన్యాయమని కూడా ఆయన అన్నారు.

శ్రీ మధులిమాయే (సోషలిస్టు) బిల్లుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరొక అడుగు ముందుకు వెళ్ళి, భారత ప్రధాన న్యాయమూర్తి, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు లేదా ప్రతినిధి సభ్యులుగా గల ఒక మండలి ఎన్నికల కమిషనరును సూచించాలన్నారు.

మధుపాడ గ్రామంలో 324 ఇండ్లు దగ్ధం : ఒక స్త్రీ మృతి

హైదరాబాద్, మార్చి 8 : విశాఖపట్నం జిల్లా మధుపాడ గ్రామంలో మొన్న మధ్యాహ్నం ఆ ప్రమాదంలో ఒక స్త్రీ మరణించినట్లు నిన్నటికల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఈ అగ్ని ప్రమాదంలో 324 ఇళ్లు దహనమైనాయని లక్షన్నర రూపాయల ఆస్తి నష్టమైనట్లు అంచనా.

సినీమావారి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు

హైదరాబాదు, మార్చి 8 : ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సినీమా కళాకారుల సంఘం వారి ప్రదర్శన కార్యక్రమానికి మార్చి 9 వ తేదీన రోడ్డు రవాణా సంస్థ వారు నగరంలో ప్రత్యేక బస్సు సర్వీసులేర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6 గంటలకు యీ ప్రదర్శన ఉంటుంది.

ప్రత్యేక బస్సులు ప్రదర్శన జరిగే నిజాం కళాశాల ఆవరణ వద్దకు సికిందరాబాద్ స్టేషను, ఆర్. టి. సి. క్రాసు రోడ్డు, విద్యానగర్, మెహిదీపట్నం, మలక్‌పేట, చార్మినార్, నవాబ్ సగర్, రామనగర్ నుంచి నడుపుతారు. కార్యక్రమం కాగానే రిటర్న్ ట్రిప్పులు ఏర్పాటు చేస్తారు.

ఏడు మీటర్ల సొరచేప

కొచ్చిన్, మార్చి 8: ఏడు మీటర్ల పొడవు, రెండున్నర మీటర్ల లావు సొరచేప అరేబియా సముద్రంలో పట్టుబడింది. విషయ్ పడవ ద్వారా దానిని గురువారం ఒడ్డుకు తీసుకు వచ్చారు.

నెల్లిమర్ల కేసులో 17 మందికి శిక్షలు

విశాఖపట్నం, మార్చి 8 : నెల్లిమర్ల జనసహకారమిల్లు కార్మిక వ్యవహారాల అధికారి హత్యకేసులో 17 మంది నిందితులకు మూడు నెలలు మొదలు అయిదు సంవత్సరాలవరకు కఠిన శిక్షలు విధిస్తూ విశాఖపట్నం మొదటి అదనపు సెషన్స్‌న్యాయమూర్తి శ్రీ బి. ఎస్. ఆనంద్ నిన్న తీర్పు చెప్పారు.

ఈ కేసులో మొత్తం 50 మందిపై నేరం మోపబడింది. అయితే 17 మందికి మాత్రమే శిక్షలు పడ్డాయి.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, మార్చి 8 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈనెల 8 వ ఇక్కడ నుంచి కారులో విజయవాడ వెడతారు. 9 వ తేదీన ఉదయం అనంతవల్లి వెళ్ళి, సాయంకాలం విజయవాడలో శాలివాహనుల సభలోను 6 గంటలకు ఎన్. జి. ఓ. ల సభలోను పాల్గొని రాత్రికి రాజధాని చేరతారు.

రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి 10 వ తేదీన విజయవాడ వెళ్ళి ఎన్. జి. ఓ. ల సభలో పాల్గొని 11 వ తేది ఉదయానికి రాజధానికి తిరిగి వస్తారు.

సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి 9 వ తేదీన ఏలూరు విజయవాడ కార్యక్రమాలలో పాల్గొంటారు. 10 వ తేదీన వాళ్ళేరు వెళ్ళి 12 ఉదయానికి రాజధాని చేరతారు.

బాంబే డైయింగ్ వారు

KANTA CHAP

అబిడ్స్ (హైదరాబాద్) మహాత్మాగాంధీ రోడ్ (సికింద్రాబాద్) కర్నూలు, మిర్యాలగూడ, ఆదోని, సంధ్యాల, పొద్దుటూరులలో వారి ప్రత్యేక సో రూమ్‌లు తెరచుటకు నిశ్చయించినారు. ఆసక్తి, ఆర్థికస్తోమత, షో రూమ్ మొదలైన సదుపాయములు గల వారు పూర్తి వివరములతో ఈ దిగువ వారి ఏరియా సోల్ డిస్ట్రిబ్యూటర్ల చిరునామాకు దరఖాస్తులు పంపగలరు.

జూలూరి వీరేశలింగం
కమర్షియల్ కార్పొరేషన్

బాంబే డైయింగ్
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు (కోస్తాఆంధ్రమినహా)
జూలూరి మాన్షన్
జనరల్ బజార్, సికింద్రాబాద్. ఫోన్: 72333.

హిందుస్థాన్ జింక్ లిమిటెడ్,
[భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ]
విశాఖపట్నం జింక్ శుద్ధి కర్మాగారం [పోస్టు] విశాఖపట్నం.
Employment Notice No. 100 (36) /VZS/74-
Adm. dated 3—3—75

విశాఖపట్నం జింకుశుద్ధి కర్మాగారంలో స్టోర్‌కీపర్ వుద్యోగమునకు ఈ క్రింద పేర్కొన్న అర్హతలు, అనుభవమున్న అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఖాళీల సంఖ్య: ఒకటి మాత్రము.
వేతన రేటు: రు. 473.20 నెలకు Consolidated
వయస్సు: 21 నుండి 40 సంవత్సరములు.

అర్హతలు: (1) గ్రాడ్యుయేటు అయివుండి స్టోర్‌కీపర్‌గా పది సంవత్సరముల అనుభవము లేక (2) డిప్లొమా హోల్డర్లు అయివుండి స్టోర్ కీపరుగా 6 సంవత్సరములు అనుభవము.

అనుభవము: పై తెలిపిన కాల పరిమితిలో స్టోర్సు సామగ్రిని స్వీకరించడం, జారీ చేయడం భద్రపర్చడం వంటి పనుల పర్యవేక్షణ మరియు మెటీరియల్ హాండ్లింగ్, కారియర్స్, సప్లయర్స్ ప్రాసెసింగ్ క్లెయిము వగైరా పనులలో ఒక భారీ ప్రైవేటు/పబ్లిక్ రంగం సంస్థలో అనుభవము వుండవలెను.

సాధారణ జాగితను పై ఈ క్రింద వివరములతో సర్టిఫికేట్ కాపీలను వగైరాలు జత పర్చిన దరఖాస్తులు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, విశాఖపట్నం జింక్ శుద్ధికర్మాగారం, హిందూస్థాన్ జింక్ స్మెల్టర్, హిందూస్థాన్ జింక్ లిమిటెడ్, విశాఖపట్నం జింక్ స్మెల్టర్ పోస్టు విశాఖపట్నం అను చిరునామాకు 25.3.75 తేదీలోపు పంపవలెను.

1. పేరు— పెద్ద అక్షరములతో.
2. తండ్రి పేరు.
3. పుట్టిన తేదీ.
4. అర్హతలు.
5. అనుభవము
6. ప్రస్తుత చిరునామా
7. శాశ్వత చిరునామా
8. షె. కు / షె. తె. లేక మాజీ సైనికులు, లాండ్ లూజర్? (సర్టిఫికేట్ జతపర్చవలెను.)
9. ఇతర వివరములు.

ఈ ఉద్యోగము 30—11—76 వరకు లేదా విశాఖపట్నం జింక్ స్మెల్టర్ ప్రాజెక్టు పూర్తి అయ్యేవరకు, ఏది ముందు అయితే అంతవరకు తాత్కాలికమైనది.

గవర్నమెంటు, క్వాజి— గవర్నమెంటు సంస్థలలో పని చేస్తున్న వ్యక్తులు తమ పై అధికార్ల ద్వారా దరఖాస్తులు పంపవలెను. ఎస్.సి. / ఎస్ టి. వారికి విశాఖపట్నం జింక్‌శుద్ధి కర్మాగారంలో భూమి కోల్పోయిన వారికి, మాజీ సైనికులకు, అసాధారణ ప్రతిభగల క్రీడాకారులకు ప్రాధాన్యత చూపబడును. ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు టి. ఎ. / డి. ఎలు యివ్వబడవు.

కె. షణ్ముగవేల్,
అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్.

శ్రీ సీతారామ శ్రీనివాస యాత్రా స్పెషల్‌వారిచే నడుపబడు

భారత్ దర్శన్ యాత్రా స్పెషల్ సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర అన్నిసౌకర్యములతో రైలుబండి

పూరి, కలకత్తా, దీఘాలు, కాశి, గయ, బదరి, బ్రహ్మకపాలం, కేదారనాథ్, కాశ్మీర్, ఢిల్లీ, బొంబాయి మొదలగుతో మరి.

దాదాపు 60 రోజులు — 12,000 కిలోమీటర్లు

గుంటూరునుండి 5—5—75న బయలుదేరును. మనిషి 13 రు950,అడ్వాన్సు150
వివరములకు: యస్. సీతారాం, వి. రత్నాదారి, పి. సాంబశివరావు, కందిమళ్ల బుచ్చయ్య లక్ష్మి సదన్, శచ్యాయల ఫ్యాక్టరీరోడ్, కొత్తపేట, గుంటూరు. ఫోన్: 20722



డీలర్ల పేర్లు – చిరునామాలు

★ అనకాపల్లి: మ్యూజిక్ సెంటరు నెహ్రూ చౌక్, ★ అనంతపురం. జెమిని రేడియో సెంటర్, 13/840 కమలానగర్, యూనివర్సల్ ట్రేడర్సు 8/67సుభాష్‌రోడ్డు, ఫోను677 ★ భీమవరం: లక్ష్మీగణేశ్వర ట్రేడింగ్ కో. స్టేషన్‌రోడ్డుఫోను364 ★చిత్తూరు: సి. ఎం. పార్థి ట్రేడర్స్, చర్చిరోడ్డు, చంద్ర ట్రేడర్స్, ఎం. ఎస్. ఆర్. మేన్షన్, ప్రకాశం స్ట్రీట్. ★ కడప : ఎస్. నర్సింహారెడ్డి, వై. వి. రోడ్డు. ఫోన్ 450పి.పి., మునగ పీజెన్సీస్, 21 / 157 ఎ, ఎస్. ఎస్. సాహెబ్ వీధి. ★ గుంటూరు : రాయల్ ట్రేడర్స్, మార్కెట్ బజార్. ఫోన్: 234. ★ గుంటూరు : శ్రీనివాస ఎలక్ట్రానిక్స్, 10. సి. వి. కె. నాయుడు బిల్డింగ్, ట్రంకు రోడ్డు. విజయ అండ్ కో. మెయిన్ రోడ్డు. ఫోన్: 21956, విజయ స్టోర్స్, మెయిన్ రోడ్డు. ఫోన్: 21191 ★ హిందూపురం: గుప్తా బ్రదర్స్, మెయిన్ బజార్. ఫోన్: 155. ★ కాకినాడ : సిటీ మ్యూజికల్స్, మెయిన్ రోడ్డు. ఫోన్: 150. ★ కర్నూలు : సి. బి. హరితరావు కో. 66—47 పార్క్. ఫోన్ : 178. వాసవి జనరల్ ట్రేడర్, నెహ్రూ రోడ్డు. ★ నెల్లూరు : బాబు ఎలక్ట్రానిక్స్. కావు వీధి. ఫోను: 1212,జనరల్ రేడియో కంపెనీ, ట్రంకు రోడ్డు. ఫోను : 79. కింగ్ అండ్ కో., ట్రంకు రోడ్డు. ఫోన్: 1184. ★ బంగోలు : పి. సమ్యూల్‌వార్ చెట్టి అండ్ సన్సు. 18—1—63. పిట్టి వారి వీధి. ఫోన్: 268., విజయ ఎలక్ట్రానిక్స్. ట్రంకు రోడ్డు. ఫోన్: 89. ★ రాజమండ్రి : కాటన్ మ్యూజికల్ స్టోర్సు. 13/ 395 పోర్టు గేటు. ఫోను: 594. నేషనల్ సాండు ఇంజనీరింగ్ వర్క్స్. మెయిన్ రోడ్డు ఫోన్: 2284, పాన్ మ్యూజికల్స్, మెయిన్ రోడ్డు, భట్నీపేట., శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర రేడియో అండ్ ఎలక్ట్రికల్ స్టోర్సు, మెయిన్ రోడ్డు. ★ శ్రీకాకుళం : డి. వెంకటరామయ్య గ్రాము ఫోన్ మ్యూజిక్ హౌస్, పెట్రోమాక్స్ వీధి. ఫోను: 11. ★ తెనాలి : శ్రీనివాస్ స్టోర్స్. 22—11—3. గాంధి చౌక్, ఫోన్. 257 ★ విజయవాడ : మాధవ అండ్ కో. 111—31—4/16 పార్క్ రోడ్డు. ఫోన్ : 76392. సోనోవిజన్ ఎలక్ట్రానిక్స్. 28—1—44ఏలూరు రోడ్డు, ఫోన్: 74216, విజయ అండ్ కో. ఏలూరు రోడ్డు. ఫోను: 75153 ★ విశాఖపట్నం : ఎంపైర్ స్టోర్స్, 25—8—272. మెయిన్‌రోడ్డు ఫోను: 4224. ప్రీతి ఎంపోరియమ్. మెయిన్ రోడ్డు. ఫోన్: 3997., రేడియో హౌస్, మెయిన్ రోడ్డు. ఫోన్: 3438. వైజాగ్ ఎంపోరియమ్, మెయిన్ రోడ్డు ఫోన్: 2660. ★ విజయనగరం : డి 'బ్రదర్స్, మహాత్మాగాంధి రోడ్డు, డి. శ్రీరాములు గ్రాము ఫోన్ ఎంపోరియమ్, 16- 1- 13. మెయిన్ రోడ్డు.

హైదరాబాద్, సికింద్రాబాద్ మరియుమిగతా రాయలసీమ ప్రాంతములకు డిస్ట్రిబ్యూటర్లు:
(1) స్వింగ్ వైన్స్, 3—5—598/1, నిజాంపాక్షిహిమాయతనగర్, హైదరాబాద్—500 029.
(2) తిమూరి ఎంటర్‌ప్రైజెస్, చంద్రలోక్‌బిల్డింగ్స్,111, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్—500 003.

గుంటూరు, కృష్ణా జిల్లాలకు:—
(1) తమ్స్ ఇండియా బీర్ & వైన్స్, 3వ లైను, లాలాపేట, గుంటూరు—2.

పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలకు:—
(1) శ్రీ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా (ఆం. ప్ర.)

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు:—
(1) ఎస్. జి. సంబంధమ్ & కం పెనీ, 10—1—21, వాల్తేరు అప్పారావు, విశాఖపట్నం—3.

మి ని రి వ్యూ

ఉత్తమ చిత్రాలు నాకూ—నాకూ అనే వారికి

"చదువు—సంస్కారం" ఒక నమూనాం!

యువతరమే కాదు కుటుంబంలో అందరూ చూడవలసినచిత్రం చదువు సంస్కారం. నాకు, నా మిత్రులకు ఈ చిత్రం ఎంతో నచ్చింది. రంగులలో ఇంత మంచి చిత్రం నిర్మించిన నిర్మాత అభినందనీయులు.

Ch. కమలాకరరావు, B Com,

లక్ష్మీపేట, విజయవాడ.





మహిజా పిక్చర్స్

యశోద కృష్ణ

నవయుగ

ఈస్ట్‌మన్‌కలర్

దర్శకత్వం: సి.యస్.రావు, B.A.(Hons) నిర్మాత: సి.హెచ్.ప్రకాశరావు

"రాకెట్"లా వస్తున్నాడు!

సద్గుణి నటరత్న N.T.రామారావు
విషాదాత్మక అభినయంతో
తారకరామ పిక్చర్స్ వారి

భలే తమ్ముడు

దర్శకత్వం
బి.ఎస్.సుబ్బారావు
అదనపు
ఎ.పుండరీకాక్షయ్య
తీతోడేటి
కృష్ణదాస్
కన్యాలాల్



విడుదల
విశ్వశాంతి
డిస్ట్రిబ్యూటర్స్

DEVI

దేశాభ్యుదయానికి కొరకులు కొనలేనిన యువతరానికి ఒకసందేశం!

టి.వి.యస్. ఇంటర్ నేషనల్ మూవీస్

రాజ్యంలో రాబందులు

నిర్మాత: కేతలత్రినాథరావు దర్శకత్వం: కె.యస్.ప్రసాద్

సంగీతం: కళాప్రపూర్ణ దేవరాజ్

DEVI

"పువ్వుని దేవుని పాదాల దగ్గరుంటే తీసికళ్ళకద్దుకుంటారు. పెలయాని నిగలో వుంటే వాసన చూసి పడిపోతారు." భారత స్త్రీ జీవితాన్ని సమగ్రంగా చిత్రించిన మనోహరదృశ్యకావ్యం.

వస్తోంది!

మనోరంజని పిక్చర్స్

భారతి

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం
వీటూరి
నిర్మాత: కె.వి.రెడ్డి

సంగీతం: కోదండపాణి
కెమెరా: దేవరాజ్

అంజలీదేవి, విజయాకంబైన్స్
శైలజా, విజయా సురేష్ కంబైన్స్
మైనూరు చిత్ర బేతాళ మనోవ్రత

నేపథ్య సంగీతం: సత్యం

మా విడుదల!

ముప్పలనేని శేషగిరిరావు
సమర్పించు

రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్

మహా సాగరంలో నిండుగా
సాగిపోయే వారి జీవిత నౌక
పెనుతుఫానుకు గురయింది.

సహనిర్మాత: బి.శ్యామ్‌ప్రసాద్
సంగీతం: చక్రవర్తి
కెమెరా: వి.వి.ఆర్.చౌదరి
ఎడిటింగ్: కె.సత్యం
ఆర్ట్: కళాధర్, భాస్కరరాజు

నైట్ డిస్ట్రిబ్యూటర్స్:
అనిల్ ప్రభాత్ ఎంటర్‌ప్రైజెస్
కర్నాటక:
నటేష్ ఫిల్మ్ ఎక్స్ఛేంజ్

రంగనాయకమ్మ నవల

బానిసత్వం

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత
వై.సునీల్ చౌదరి

మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
దాసరినారాయణరావు

RamaRao Arts

VEEKAY